ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
జిల్లా వార్తలు
5
మంగళవారం 24 సెప్టెంబరు 2024





తినో తినక కూడబెట్టుకుని కొనుగోలు చేసిన స్థలాలు, భూములకు రక్షణ కరువవుతోంది. ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాల్సిన అధికారులు బరితెగిస్తున్నారు. ప్రజల ఆస్తుల రిజిస్ట్రేషన్ల వ్యహారంలో బాధ్యత మరచి ప్రవర్తిస్తున్నారు. తప్పుడు పత్రాలతో వచ్చే ఆక్రమణదారులకు, కబ్జాదారులకు కళ్లెం వేయకుండా కాసులకు కక్కుర్తి పడి అడ్డగోలు రిజిస్ట్రేషన్లకు తెగబడుతున్నారు. గడచిన ఏడాది కాలంలో ఇలాంటి తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసి కడప, ప్రొద్దుటూరులో అడ్డంగా దొరికి ముగ్గురు సబ్ రిజిస్ట్రార్లు రామలక్ష్మమ్మ, శ్యామలాదేవి, సుందరేషన్ సస్పెండ్ అయ్యారు. అంతేకాకుండా ఇటీవల కడపలో అర్బన్, రూరల్ రిజిస్ట్రేషన్ల కార్యాలయాల్లో ప్రేతాత్మలకు ప్రాణాలు పోసి రిజిస్ట్రేషన్లు చేయడం... కడపలోని ఏ-1 నగర్‌లోని ఒకే ఆస్తిని ఒకే వ్యక్తి అమ్మగా 9 సార్లు రిజిస్ట్రేషన్లు చేయడంతో ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లపై పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. బుగ్గవంక భూములు, రైల్వే భూములను కూడా వదలలేదు. డాడీ హోం స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లలో కూడా చక్రం తిప్పడంతో సబ్ రిజిస్ట్రార్‌తో పాటు జిల్లా ఉన్నతాధికారి మెడకు ఉచ్చు బిగిస్తున్నట్లు తెలుస్తోంది.

అక్రమాల రిజిస్ట్రార్లు..!

- తప్పుడు పత్రాలతో అడ్డగోలు రిజిస్ట్రేషన్లలో దిట్టలు
- ఇప్పటికే ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లపై ఎఫ్ఐఆర్‌లు
- ఏడాది కాలంలో ముగ్గురు సస్పెన్షన్
- బిగ్ బాస్ పాత్రపై సందేహాలు?

కడప(కలెక్టరేట్), సెప్టెంబరు 23: కొంత కాలంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి తంతు ఒక్కొక్కటీ బయటకు వస్తుండంతో ఆ శాఖలో ఉద్యోగులకు ముచ్చెమటలు పడుతున్నాయి. బదిలీల సమయం కావడంతో ఏదో రకంగా నేడో రేపో ఇక్కడ నుంచి వేరే ప్రాంతాలకు బదిలీ చేసుకునేందుకు కూడా పెద్ద ఎత్తున పైరవీలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు వెలుగులోకి వచ్చిన అక్రమ రిజిస్ట్రేషన్లలో సబ్ రిజిస్ట్రార్ల పాత్రతో పాటు, జిల్లా ఉన్నతాధికారి పాత్ర కూడా అంతే స్థాయిలో ఉందనే విమర్శలు వినిపిస్తుండం గమనార్హం.

ఎనీవేర్ రిజిస్ట్రేషన్లలో మైండ్ గేమ్

స్థిరాస్తులైన భూములు, ఇంటి స్థలాలు రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా సరే.. వీటిని ఎక్కడి నుంచైనా ఎనీవేర్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. వినియోగదారులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని కొందరు అవినీతి సబ్ రిజిస్ట్రార్లు తమ పాలిట కల్పతరువుగా మార్చుకున్నారు. ఆక్రమణదారులు, కబ్జాదారులతో చేతులు కలిపి ఎనీవేర్ రిజిస్ట్రేషన్లలో మైండ్ గేమ్‌కు దిగారు. ఉదాహరణకు.. కడపలో కోట్ల విలువచేసే ఆస్తిని అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే మొదట ఆ స్థలం ఏ రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలోకి వస్తుందో ఆ సబ్ రిజిస్ట్రార్‌తో లక్షల రూపాయలకు ఒప్పందం చేసుకుంటారు. ఆ తరువాత ఎక్కడో విజయవాడ, నెల్లూరు, కర్నూలులో ఉండే రిజిస్ట్రేషన్ అధికారితో ఇక్కడి అధికారి లాలూచి పడి ఎనీవేర్ రిజిస్ట్రేషన్లకు దిగుతారు. ఎనీవేర్ రిజిస్ట్రేషన్లలో లొసుగులను ఔపోసన పట్టిన కొందరు అక్రమదారులకు ఆ శాఖలోని ఉన్నతాధికారుల సహకారం ఉండడంతో క్లియరెన్స్ దొరికి కోట్లాది రూపాయల ఆస్తులను గుప్పిట్లోకి తీసుకుంటున్నారు. దీంతో అన్ని పత్రాలతో భూములున్న అసలు హక్కుదారు తీవ్రంగా నష్టపోయి కోర్టుల చుట్టూ తిరుగుతూ.. పోలీసు కేసులు పెట్టుకుంటూ ఆర్థికంగా నష్టపోతూ మానసిక వ్యథను అనుభవిస్తున్నారు.

అడ్డమైన డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు

జిల్లాలో ఎక్కువగా కడప ప్రాంతంలో ఖరీదైన స్థలాలు ఉన్నాయి. వాటికి సంబంధించి ఏదో రకంగా కొన్ని పత్రాలను అడ్డంగా పెట్టుకుని రిజిస్ట్రేషన్ అధికారులతో కుమ్మక్కు అవుతున్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఆర్, 1-బి అడంగళ్, ఆర్‌హెచ్‌లల్లో ఉండే పేర్లను పరిగణనలోకి తీసుకుంటారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి అందులోని పేర్లను ప్రామాణికంగా భావించి ఆధార్ కార్డులను నకిలీవి తయారుచేసే ముఠాలు కడప, ప్రొద్దుటూరులో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ముఠాల సాయంతో కొందరు అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తూ స్థిరాస్తిదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. పులివెందుల, కడప అర్బన్ పరిధిలో కొందరు అడ్వొకేట్లు డూప్లికేట్ డెత్ సర్టిఫికెట్లు, ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్లను సిద్ధం చేసి నాలుగైదు రిజిస్ట్రేషన్లకు తెగబడ్డారు. స్థిరాస్తిదారుల ఫిర్యాదుతో ఈ గుట్టు రట్టయింది. తప్పుడు రిజిస్ట్రేషన్లను రద్దు చేసేందుకు సబ్ రిజిస్ట్రార్లు నానా తిప్పలు పడుతుండడం గమనార్హం.



డాక్యుమెంట్లను పరిశీలించాల్సింది సబ్ రిజిస్ట్రార్లే

- పీవీఎన్ బాబు, జిల్లా రిజిస్ట్రార్

స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ సమయంలో అందుకు సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాల్సిన బాధ్యత సబ్ రిజిస్ట్రార్లదే. పై అధికారులు ఒత్తిడితో తొందరగా రిజిస్ట్రేషన్లు చేయాలని చెబుతుంటారు. కానీ, రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో తప్పొప్పులకు సబ్ రిజిస్ట్రార్లే బాధ్యత వహించాల్సి ఉంటుంది. వివాదాస్పదమైన డాడీ హోం ఆస్తుల రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో వాటిని రద్దు పరిచేందుకు చర్యలు తీసుకుంటాం. మా శాఖకు సంబంధించిన రికార్డుల పరిశీలన సాధ్యమే కానీ.. రెవెన్యూశాఖ నుంచి వచ్చే డెత్, ఇతర సర్టిఫికెట్లు నకిలీవో కాదో గుర్తించడం సాధ్యం కాదు. ఇలాంటి తప్పుడు సర్టిఫికెట్ల కారణంగా రిజిస్ట్రేషన్ శాఖకు మచ్చతప్పడం లేదు.

బిగ్‌బాస్ పాత్రపై సందేహాలు

జిల్లా కేంద్రాల్లో జరిగే కొన్ని వివాదస్పదమైన స్థిరాస్తుల రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో ఆ శాఖలో కీలకంగా చెప్పుకునే అధికారి హస్తం ఉన్నట్లు తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. తనకు అనుకూలురైన వారికి రిజిస్ట్రేషన్లు చేయించేందుకు తన సీటును వదిలి ఏకంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భైఠాయించి ఆగమేఘాల మీద రిజిస్ట్రేషన్లు చేయించడంలో అందె వేసిన చెయ్యిగా ఆ శాఖ ఉద్యోగులు చెప్పుకొస్తున్నారు. అంతేకాకుండా కొందరు సబ్ రిజిస్ట్రార్లను తన అదుపులో పెట్టుకుని రాజకీయ పెద్దల ఒత్తిడికి తలొగ్గి తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించారు. దీంతో ఆ సబ్ రిజిస్ట్రార్లు బలి పశువులుగా మారి ఇప్పుడు ఆ తప్పులు కప్పిపుచ్చుకునేందుకు నానా తిప్పలు పడుతున్నారు. సబ్ రిజిస్ట్రార్, బిగ్‌బాస్‌లను మెయింటెన్ చేయడంలో కొందరు డాక్యుమెంట్ రైటర్ల పాత్ర కీలకంగా కనిపిస్తోంది. 2022 నుంచి ఇప్పటి వరకు స్థిరాస్తులకు సంబంధించి కోట్ల రూపాయల విలువగల రిజిస్ట్రేషన్లు జరిగాయి. అందులో కొన్ని డాక్యుమెంట్ల నెంబర్లు 6077, 6084, 198, 421, 1394 వరకు 2022లో రిజిస్ట్రేషన్లు జరిగాయి. 2023లో 4701, 2024లో 6080 డాక్యుమెంట్లతో జరిగిన రిజిస్ట్రేషన్లతో సబ్ రిజిస్ట్రార్ల నుంచి బిగ్‌బాస్ వరకు కాసుల వర్షం కురిసినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. కంచే చేను మేసిన చందంగా స్థిరాస్తిదారుల ఆస్తులకు భద్రత కల్పించాల్సిన అధికారులు హక్కుదారులకు తెలియకుండా అడ్డగోలుగా ఆస్తుల రిజిస్ట్రేషన్లకు తెగబడ్డ తీరు చూస్తే విస్తు పోవాల్సిందే. ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే స్థిరాస్తులకు రక్షణ ఉండదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో నేరాలను అరికడతాం



మాట్లాడుతున్న రాయలసీమ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్

- వరుస దొంగతనాలపై ప్రత్యేక విభాగం ఏర్పాటు
- రాయలసీమ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్

పులివెందుల టౌన్, సెప్టెంబరు 23: జిల్లాలో వరుసగా జరుగుతున్న నేరాలను ప్రజల భాగస్వామ్యంతో అరికడతామని, వరుస దొంగతనాలపై జిల్లా కేంద్రంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని రాయలసీమ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ అన్నారు. సోమవారం సాయంత్రం పులివెందుల డీఎస్పీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారానికి ఒక సబ్ డివిజన్ తనిఖీ చేసే కార్యక్రమంలో భాగంగా పులివెందులకు వచ్చానన్నారు. ఈ మధ్యకాలంలో వరుసగా పులివెందుల సబ్ డివిజన్‌లో దొంగతనాలు జరుగుతున్నాయని వీటిని అరకట్టేందుకు ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటు, జిల్లాలో నేరాలు అరికట్టేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశామని అన్నారు. నేరానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పులివెందుల సబ్ డివిజన్‌లో గంజాయి మట్కా గ్యాంబ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక ప్రణాళికను ఎస్పీ చేపట్టారన్నారు. అవసరమైన చోట సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, పులివెందుల డీఎస్పీ మురళీనాయక్, అర్బన్ రూరల్ ట్రాఫిక్ సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు పాల్గొన్నారు.

ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

- ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు

కడప(క్రైం)/ జమ్మలమడుగు, సెప్టెంబరు 23: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి ఎస్పీ నేరుగా ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వర మే సమగ్ర విచారణ జరిపి వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు.

ప్రాణహాని ఉంది : రాజా ఫౌండేషన్ (మైలవరం) ప్రస్తుత కమిటీ సభ్యులు తమను బెదిరిస్తున్నారని వారి నుంచి ప్రాణ హాని ఉందని ఆ సంస్థ మాజీ చైర్‌పర్సన్ రాధ, సీఈవో కవిత ఎస్పీ హర్షవర్ధన్‌రాజుకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారు కడపలోని ఎస్పీని కలసి రాజాఫౌండేషన్ డాడీహోం పూజా స్కూల్‌కు సంబంధించి వివిధ సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ట్రస్టును రాయించుకున్న ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ బంగారు వ్యాపారవేత్త బుశెట్టి రామమోహన్‌రావు, బీజేపీ నాయకులు న్యాయవాది జి.శ్రీనివాసులు నుంచి ప్రాణహాని ఉందన్నారు. అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారంటూ పలు సాక్ష్యాలను అందజేశారు. వారి నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరారు. విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వారికి హామీ ఇచ్చారు.



తమకు ప్రాణహాని ఉందని ఎస్పీ హర్షవర్ధన్‌రాజుకు తెలుపుతున్న మైలవరం రాజా ఫౌండేషన్ మాజీ కమిటీవారు

జడ్పీ శాఖలో 305 మంది బదిలీ

- పీఆర్ శాఖలో 132 మంది

కడప రూరల్, సెప్టెంబరు 23: సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా ప్రజాపరిషత్ శాఖలో 305 మంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని బదిలీచేశారు. ఇందులో పరిపాలనా అధికారులు (ఏవో) 29 మంది, సీనియర్ అసిస్టెంట్లు 36 మంది, జూనియర్ అసిస్టెంట్లు 79 మంది, టైపిస్టులు 29 మంది, రికార్డు అసిస్టెంట్లు 62 మంది, అటెండర్లు 60 మంది, వాచ్‌మన్‌లు 10 మంది ఉన్నారు. ఎంపీడీవోల బదిలీ వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఇక పంచాయతీ రాజ్‌శాఖలో 132 మంది బదిలీ అయ్యారు. కడప డివిజన్ పీఆర్ ఐలో ఈఈగా పనిచేస్తున్న రుద్రరాజు కర్నూల్ జిల్లా పీఆర్ఐ ఈఈగా బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో తిరుపతి జిల్లాలో పీఆర్ఐ ఈఈగా పనిచేస్తున్న శేఖర్‌రెడ్డిని నియమించారు. బద్వేల్ డివిజన్ పీఆర్ఐలో ఈఈగా పనిచేస్తున్న కే.నాగరాజును నంద్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో ఏపీఎంఐడీసీ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ విజయవాడలో పనిచేస్తున్న ఎస్.లక్ష్మిపతిరెడ్డిని నియమించారు. పులివెందుల డివిజన్ పీఆర్ ఐలో ఈఈగా పనిచేస్తు డిప్యూటేషన్‌పై నంద్యాల జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఎం.రామ్మోహన్‌ను తిరుపతి డివిజన్‌కు బదిలీ చేశారు. ఈయన స్థానంలో ఎవరినీ నియమించలేదు. వీరితో పాటు మరో ఏడుగురు డిఈలు, 37 మంది ఏఈలు, 85 మంది జూనియర్ అసిస్టెంట్లు బదిలీ చేయబడ్డారు.

నేటి నుంచి 'పొలం పిలుస్తోంది'

కడప(రూరల్), సెప్టెంబరు 23: జిల్లాలో మంగళవారం నుంచి క్షేత్రస్థాయిలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ప్రారంభం కానుంది. ఇందులో భాంగా ప్రతి మంగళవారం, బుధవారం ఉదయం ఒక గ్రామం, సాయంత్రం ఒక గ్రామం చొప్పున క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పంటలను పరిశీలించి, తదుపరి గ్రామ సభ ఏర్పాటుచేయనున్నారు. సభలో వ్యవసాయ శాఖ, అనుబంధశాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని రైతుల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టనున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం నుంచి పొలం పిలుస్తోంది కార్యక్రమ విజయవంతానికి వ్యవసాయ అనుబంధశాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా వ్యవసాయాధికారి ఏ.నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు ప్రయోజనం చేసేందుకే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.

ట్రాన్స్‌కోలో బదిలీలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కడప, సెప్టెంబరు 23 (ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌కోలో జరుగుతున్న అవినీతి గోల్‌మాల్‌పై ఇటీవల ఆంధ్రజ్యోతిలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. ఇది ట్రాన్స్‌కోలో సంచలనమైంది. ఈ నేపథ్యంలో బదిలీల్లో భాగంగా పలువురిని బదిలీ చేశారు. పులివెందుల లో పనిచేస్తున్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జింకల శ్రీకాంత్‌ను కర్నూలు జిల్లా ఆలూరు, మైదుకూరులో టెక్నికల్ ఏఈగా పనిచేస్తున్న జబ్బార్‌ను ప్రొద్దుటూరుకు, వనిపెంట ఏఈగా పనిచేస్తున్న వెంకటేశ్‌ను కడపకు బదిలీ చేశారు. వీరితో పాటు మరికొంత మంది బదిలీలు జరిగాయి.

ట్రిపుల్‌ఐటీ ఘటనపై ఎస్పీ సీరియస్

- 9 మంది బైండోవర్

వేంపల్లె, సెప్టెంబరు 23: ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలోని క్యాంటీన్‌ల వద్దకు టీడీపీ నాయకులు వెళ్లి ఖాళీ చేయాలని కోరిన ఘటనపై ఎస్పీ హర్షవర్ధన్ రాజు సీరియస్ అయ్యారు. దీనిపై ఆర్కేవ్యాలీ సీఐ నాగరాజు, ఎస్ఐ భాస్కర్‌రెడ్డితో మాట్లాడారు. అసలేం జరిగిందన్న వివరాలను ఆరాతీశారు. ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి దిగిన సీఐ, ఎస్ఐలు ట్రిపుల్‌ఐటీకి వెళ్లి డైరెక్టర్ కుమారస్వామి గుప్త, ఏఓ పెనుగొండ రవికుమార్, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. ఇలాంటి ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. శాంతిభద్రతల సమస్య ఉందని భావిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని డైరెక్టర్‌కు తెలిపారు. కాగా ట్రిపుల్‌ఐటీలో టీడీపీ నాయకులు ఎప్పుడు వచ్చారు, ఎక్కడెక్కడకు వచ్చారు అన్న వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఈ వ్యవహారంలో తొమ్మిది మంది టీడీపీ నేతలపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ట్రిపుల్‌ఐటీలోకి వెళ్లాలంటే అధికారుల అనుమతి తీసుకుని వెళ్లాలని టీడీపీ నాయకులకు సీఐ ఈ సందర్భంగా సూచించారు. కాగా.. ట్రిపుల్‌ఐటీకి ఎవరైనా గుంపులుగా గాని, కొత్తవ్యక్తులు వచ్చినపుడు అనుమతి ఉంటేనే లోపలికి పంపాలని డైరెక్టర్ కుమారస్వామి గుప్త, ఏఓ రవికుమార్‌లు సెక్యూరిటీ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం సెక్యూరిటీ వారితో ఏఓ సమావేశం నిర్వహించారు. ఎవ్వరు వచ్చినా ఉన్నతాధికారులకు తెలియజేసి వారి అనుమతి తీసుకున్నాకే లోపలికి పంపించాలని చెప్పారు.



ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ గుప్తతో సమావేశం అయిన సీఐ నాగరాజు, ఎస్ఐ తదితరులు

సమాచారం తెలుసుకునేందుకే..

ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో క్యాంటీన్ ఎలా నిర్వహించుకుంటున్నారు, ఏమేమి అవసరం, ఎంత పెట్టుబడి కావాలి అన్న సమాచారం తెలుసుకునేందుకు టీడీపీ నాయకులు వెళ్లారని టీడీపీ మండల పరిశీలకుడు అజ్జుగుట్ట రఘునాథరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ట్రిపుల్‌ఐటీకి వెళ్లిన తమ నాయకులు ఏ క్యాంటీన్ వద్ద దౌర్జన్యం చేయలేదని, దురుసుగా వ్యవహరించలేదని అన్నారు. వివరాలు తెలుసుకుని క్యాంటీన్‌లోనే టీ తాగి వచ్చారని తెలిపారు.

టీడీపీలోకి వైసీపీ కార్పొరేటర్ సూర్యనారాయణ

కడప(ఎడ్యుకేషన్), సెప్టెంబరు 23: కడప 25వ డివిజన్‌కు చెందిన వైసీపీ కార్పొరేటర్ సూర్యనారాయణ టీడీపీలో చేరారు. ఈ మేరకు సోమవారం కడప నగరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనకు ఎమ్మెల్యే ఆర్.మాధవి, జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. టీడీపీ నేతల మనోభీష్టం మేరకే ఇతర పార్టీల నుంచి వచ్చేవారిని ఆహ్వానిస్తున్నామన్నారు. టీడీపీలో సీనియర్లకు సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు. 25వ డివిజన్ అభివృద్ధికి తోడ్పడతామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్లనే ఆ పార్టీకి మనుగడ లేకుండా పోతోందన్నారు. ఇప్పటికే చాలాచోట్ల కౌన్సిలర్లు, కార్పొరేటర్లు వార్డుమెంబర్లు వైసీపీని వీడి వెళుతున్నారన్నారు. సూర్యనారాయణ టీడీపీలో చేరాలని నిర్ణయించడం సంతోషించదగ్గ విషయ మన్నారు. పార్టీకి యువత ఎంతో అవసరమని నియోజకవర్గం, రాష్ట్రం బాగుపడాలన్నా యువత చేతిలోనే ఉందన్నారు. గత పదేళ్లుగా ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పటికీ కడపను అభివృద్ధి చేయడంలో గత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. గత ప్రభుత్వం టీటీడీని అపవిత్రం చేసిందన్నారు. దేవస్థానంలో ఎంతో పవిత్రమైన లడ్డును అపవిత్రం చేశారని దుయ్యబట్టారు. అనంతరం కార్పొరేటర్ సూర్యనారాయణ మాట్లాడుతూ వైసీపీ అవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేస్తున్నానని అన్నారు. అయినా తనకు గుర్తింపు లేకపోవడంతో ఎమ్మెల్యే మాధవి చేస్తున్న అభివృద్ధి చూసి టీడీపీలో చేరానన్నారు. ఆయనతో పాటు పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు.



వైసీపీ కార్పొరేటర్ సూర్యనారాయణకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఆర్. మాధవి

బంగారు దుకాణంలో చోరీ

- రూ.1.30 కోట్ల వస్తువులు అపహరణ : బాధితులు
- రూ.12 లక్షల నగలు చోరీ : పోలీసులు

మైదుకూరు రూరల్, సెప్టెంబరు 23: మైదుకూరులోని ఓ బంగారు నగల దుకాణంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. బాధితులు రూ.1.30 కోట్ల నగలు చోరీ అయ్యాయని తెలుపగా పోలీసులు మాత్రం రూ.12 లక్షల నగలు దొంగతనం అయ్యాయని అంటున్నారు. వివరాలు ఇలా..



బంగారు దుకాణంలో విచారిస్తున్న పోలీసులు

మైదుకూరులోని బద్వేల్ రోడ్డులో ఉన్న మిట్టా జువెలర్స్ యజమాని సురేశ్ గురువారం చెన్నైలో నిర్వహించే బంగారు నగల ఎగ్జిబిషన్‌కు వెళ్లాడు. దీంతో సురేశ్ తండ్రి సుబ్బరాయుడు, మరో కుమారుడు రెండు రోజుల పాటు వ్యాపారం నిర్వహించారు. ఆదివారం దుకాణం తెరవకపోవడంతో రాత్రివేళ దుండగులు దుకాణం వెనుకవైపు ఉన్న దాదాపు 10 అడుగులు ఎత్తుగల గోడ దూకి లోపలకు వచ్చారు. 3 షట్టర్లు, రెండు చెక్క తలుపులు పగులగొట్టి లోనికి ప్రవేశించారు. సీసీ కెమరాల వైర్లు కత్తిరించి, హార్డ్ డిస్క్‌ను తీసుకున్నారు. షోకేసులో ఉన్న బంగారు, వెండి వస్తువులు చోరీ చేశారు. అక్కడే ఉన్న లాకరు తెరవలేక పోయినట్లు తెలుస్తోంది. యజమాని సురేశ్ సోమవారం తెల్లవారుజామున తన మొబైల్ ఫోన్‌కు కనెక్టర్ అయిన దుకాణం సీసీ కెమెరాల దృశ్యాలను చూసేందుకు ప్రయత్నించాడు. అయితే సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో అనుమానం వచ్చి వెంటనే తండ్రి సుబ్బరాయుడుకు తెలిపాడు. ఆయన హుటాహుటిన దుకాణం వద్దకు వెళ్లి తెరవగా చోరీ చేసినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. దాదాపు కోటి రూపాయల విలువైన బంగారు, 30 లక్షల విలువైన వెండి వస్తువులు చోరీకి గురైనట్లు యజమాని మిట్టా సురేశ్ సోమవారం మీడియాకు తెలిపారు. అయితే ఎస్ఐ మద్దిలేటి మాత్రం దాదాపు రూ.12 లక్షల విలువైన వస్తువులు మాత్రమే చోరీ అయ్యాయని మీడియాకు తెలిపారు.

జిల్లాలో మోస్తరు వర్షం

కడప(ఎడ్యుకేషన్), సెప్టెంబరు 23: జిల్లాలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు భారీగా వర్షం కురిసింది. కడప నగరంలో పలుచోట్ల జలమయం అయింది. కడప డివిజన్‌కు సంబంధించి 142.2 మి.మీ వర్షపాతం కురిసింది. అలాగే బద్వేలు డివిజన్‌లో 79.4, జమ్మలమడుగులో 128.6, పులివెందులలో 11.4 మిమీ వర్షం కురిసింది.

ఆర్టీసీ కడప జోన్ ఈడీ బదిలీ

కడప(మారుతీనగర్), సెప్టెంబరు 23: ఆర్టీసీ కడ జోన్ ఈడీగా పనిచేస్తున్న చెంగల్‌రెడ్డి బదిలీ అయ్యారు. ఆయనను విజయవాడలోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయ ఇంజనీరింగ్ విభాగానికి బదిలీ చేశారు. అక్కడి ప్రధాన కార్యాలయం ఈడీ ఆపరేషన్ విభాగంలో పనిచేస్తున్న చంద్రశేఖర్‌ను ఆర్టీసీ కడప జోన్ ఈడీగా నియమించారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి



రైల్వేకోడూరు(రూరల్) సెప్టెంబరు 23: మండలంలోని శెట్టిగుంట రైల్వేస్టేషన్ సమీపంలో రైలు కిందపడి చెన్నైకు చెందిన వ్యక్తి మృతి చెందాడు.. రైల్వే పోలీసుల వివరాల మేరకు... సోమవారం ఉదయం స్థాని కులు రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని సమా చారం ఇచ్చారు. ఈ మేరకు సంఘటన స్థలానికి వెళ్లి విచారించగా... మృతుడు చెన్నైకు చెందిన అరుణ్‌కుమార్‌గా(30) గుర్తించి శవ పరీక్ష నిమిత్తం కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

స్కూల్ వ్యాన్ ఢీకొని మహిళ...

రైల్వేకోడూరు(రూరల్) సెప్టెంబరు 23: మండలంలోని రెడ్డివారిపల్లె గ్రామంలో పట్టణానికి చెందిన ఓ ప్రైవేట్ స్కూల్ వ్యాన్ ఢీకొనడంతో అదే గ్రామానికి చెందిని మద్దూరి బుజ్జమ్మ(45) మృతి చెందింది. స్థానికుల వివ రాల మేరకు.. మృతురాలు మతిస్థిమితం లేక గ్రామంలో సంచరిస్తూ ఉండేది. సోమవారం స్కూల్ వ్యాన్ పిల్లల ను ఎక్కించుకుని రివర్స్ తీస్తుం డగా ఆమెను ఢీకొన డంతో తీవ్రంగా గాయపడింది. వెంటనే స్థానికులు గుర్తించి హుటాహుటిన తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బం. దువులు, పోలీసులు తెలిపారు. ఈసంఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు కోడూరు ఎస్‌ఐ నవీన్ బాబు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి...



మహబూబ్‌బాషి (ఫైల్)

జమ్మలమడుగు, సెప్టెంబరు 23: మండలంలోని దేవగుడి గ్రామం పెన్నానది వద్ద ఎక్కలూరు షేక్ మహబూబ్‌బాష (32) అనే వ్యక్తి అను మానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. దేవగుడి గ్రామానికి చెందిన మహబూబ్‌బాష వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవాడు. ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం భార్య కువైట్‌లో ఉంది. అయితే 21వ తేదీ ఉదయం 11గంటల సమయంలో గ్రామంలో ఓ పెళ్లి సందర్భంగా బంధువులైన ఇద్దరితో కలిసి మద్యంసేవించాడు. గ్రామం పక్కనే ఉన్న పెన్నానదిలోకి స్నానానికి వెళ్లాడు. ఆ రోజు నుంచి తిరిగి రాలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు అర్బన్ పోలీసు స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేస్తుండగా సోమవారం ఉదయం దేవగుడి గ్రామం పెన్నానది శివార్లలో మృతదేహం లభ్యమైంది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి అర్బన్ పోలీసులు వెళ్లి పరిశీలించారు. మృతదేహానికి ఘటనా స్థలంలోనే వైద్య బృందంచే పోస్టుమార్టం నిర్వహించారు. బాధితుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ లింగప్ప తెలిపారు.

మోరీని ఢీకొని వ్యక్తి ..

సిద్దవటం, సెప్టెంబరు 23: మండలంలోని నేకనాపురం క్రాస్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ద్విచక్ర వాహనంలో వస్తూ అతివేగంగా వస్తూ.. బెటాలియన్ కల్వర్టు సమీపంలో మోరీని ఢీకొన్నాడు. దీంతో ఆ వ్యక్తికి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు వయస్సు 40 సంవత్సరాలు ఉంటుందని.. ఆచూకీ కోసం విచారణ చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

తాగుడుకు బానిసై ఆత్మహత్య



జమ్మలమడుగు, సెప్టెంబరు 23: జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన సంజాముల దస్తగిరి (40) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలిలా.. దస్తగిరి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈయన గత మూడు నెలలుగా కూలి పనులకు వెళ్లకుండా తాగుడుకు బానిసయ్యాడు. సోమవారం మధ్యాహ్నం ఇంటిలో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం తెలిసిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ లింగప్ప తెలిపారు.

13 దుంగలు పట్టివేత

వేంపల్లె, సెప్టెంబరు 23: మండలంలోని అలిరెడ్డిపల్లె సమీపంలోని కొండ ప్రాంతంలో దాచి ఉంచిన ఎర్రచందనం దుంగలను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. వేంపల్లె ఫారెస్టు అధికారులకు అందిన సమాచారంతో తనిఖీలు నిర్వహించగా అలిరెడ్డిపల్లె ప్రాంతంలోని ట్రెంచ్ వద్ద కప్పి ఉంచిన ఎర్రచందనం దుంగలు బయటపడ్డాయి. వాటిని స్థానిక అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. ఎర్రచందనం దుంగలను దాచి ఉంచిన నిందితుల కోసం గాలిస్తున్నట్లు వేంపల్లె అటవీ శాఖ అధికారులు తెలిపారు.

మోటరుబైకు షెడ్డులో అగ్నిప్రమాదం

● రూ.5లక్షలు ఆస్తినష్టం



పోరుమామిళ్ల, సెప్టెంబరు 23: పోరుమామిళ్లలోని మల్లకతవ సమీపంలో ఉన్న బాలాజీ బైకు మెకానిక్ షాపులో సోమవారం షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో షాపులో ఉన్న మోటరు బైకులు, సామాన్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. దాదాపు రూ.5లక్షలు నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపులోకి తెచ్చారు. పోరుమామిళ్ల సర్పంచ్ యనమల సుధాకర్ బాధితున్ని పరామర్శించి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

భయం గుప్పిట్లో.. శెట్టివారిపల్లె

● గ్రామం చుట్టూ కొండ ప్రాంతం, గాలేరు-నగిరి కాల్వ ● రాత్రి వేళ అడవి జంతువులు చిరుతల సంచారం
● బిక్కు బిక్కుమంటూ గ్రామ ప్రజల జీవనం ● గత టీడీపీ ప్రభుత్వంలో ముంపు గ్రామంగా ప్రకటన
● అమలు కాని వైసీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి హామీ ● కూటమి ప్రభుత్వంపై ఆశలు ● ముంపు గ్రామంగా ప్రకటించాలని వేడుకోలు

ఆ గ్రామం చుట్టూ కొండ ప్రాంతం.. ఓ వైపు గాలేరు-నగిరి ప్రధాన కాల్వ... గ్రామంలో నుంచి ప్రధాన రహదారికి రాకపోకలు సాగించాలంటే.. ఉన్న ఒకే ఒక్క వంతెనే మార్గం.. ఇక వర్షాకాలం వచ్చిందంటే.. కొండ ప్రాంతం నుంచి గ్రామాన్ని వర్షపు నీరు చుట్టు ముట్టడం.. రాత్రి అయ్యిందంటే అడవి జంతు వుల సంచారం.. ఇలా ఏళ్ల తరబడి ఆ గ్రామ ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. గ్రామాన్ని ముంపు గ్రామం కింద ప్రకటించి న్యాయం చేస్తే.. ఊరు వదిలి వెళతామంటున్నారు. ఆ గ్రామ ప్రజల ఆవేదనను ఒక్కసారి పరిశీలిస్తే...

ముద్దనూరు సెప్టెంబరు 23: మండల పరిధిలోని శెట్టివారిపల్లె గ్రామ ప్రజలు భయం గుప్పిట్లో బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. కొండప్రాంతం కావడం.. అడవి జంతువుల సంచారం కూడా ఉండటంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. మండల కేంద్రానికి దాదాపు 18కిలో మీటర్ల దూరంలో శెట్టివారిపల్లె ఉంది. గ్రామంలో దాదాపు 270 గృహాలు, 800 పైగా జనాభా ఉన్నారు. గ్రామం గండికోట కొండకు అనుకొని ఉంది. అంతేకాకుండా గ్రామం ముందు వైపు గాలేరు-నగిరి ప్రధాన కాల్వ ఏర్పాటు చేశారు. కాల్వ మీదుగా తాడిపత్రి ప్రధాన రహదారికి దాదాపు 2కిలో మీటర్లు ఉంటుంది. ఈ గ్రామంలోకి వెళ్లాంటే రైల్వేబ్రిడ్జి కింద నుంచి వెళ్లాలి. ఇక వర్షం వస్తే కొండ ప్రాంతం నుంచి వచ్చే వర్షపు నీరు గ్రామాన్ని చుట్టేస్తుంది. గ్రామంలోకి వెళ్లేందుకు గాలేరు-నగిరి కాల్వపై ఏర్పాటు చేసిన వంతెన ఒక్కటే మార్గం. ఈ బిడ్జి ప్రక్కన ఉన్న మట్టి కోతకు గురై ప్రమాదకరంగా ఉంది. గ్రామంలోకి కనీసం ఆటోలు వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయి. దీంతో గ్రామంలోకి వెళ్లాలన్నా, భయటకు రావాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక చీకటి పడితే అడవి జంతువుల సంచారంతో గ్రామ ప్రజలు భయం భయంగా గడపాల్సి వస్తుంది. గండికోట బ్యాక్ వాటర్ గ్రామ సమీపంలో ఉండటంతో తాగునీటి కోసం చిరుతలు వస్తున్నాయని.. మూడేళ్ల క్రితం గ్రామ సమీపంలోని పొలాల్లో చిరుత కరెంటు షాక్‌తో మృతి చెందిందని గ్రామస్థులు చెప్పుకొస్తున్నారు.

ముంపు గ్రామంగా ప్రకటించాలి

గ్రామాన్ని గండికోట ప్రాజెక్టు ముంపు గ్రామంగా ప్రకటించాలని ఎప్పటి నుంచో కోరుతున్నా పట్టించుకునే వారే లేరు. 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రజల సమస్యలను తెలుసుకొని శెట్టివారిపల్లెను ముంపు గ్రామంగా ప్రకటిస్తూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏరియల్ సర్వే కూడా చేశారు. ఇళ్ల సర్వే కూడా అయ్యింది. కొందరు అధికారులు డబ్బులు తీసుకొని ఇళ్ల సర్వేలో భారీ అవకతవకలు చేశారని కొందరు ఫిర్యాదు చేయడంతో సర్వే నిలిచిపోయింది. అయితే ఈ విషయంలో 2019 ఎన్నికల్లో భాగంగా గ్రామంలో వైసీపీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి శెట్టివారిపల్లెను ముంపు గ్రామంగా ప్రకటిస్తామని ఎంపీ అవినాష్‌రెడ్డి హామీ ఇచ్చారు.. అధికారంలోకి వచ్చినా హామీని నెరవేర్చలేదు. దీంతో 2024 ఎన్నికల్లో ఆ గ్రామ ప్రజలు ఎన్డీఏ వైపు మొగ్గు చూపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పకడ్బందీగా సర్వే చేసి శెట్టివారి పల్లెను ముంపు గ్రామంగా ప్రకటించాలని ప్రజలు కోరుతున్నారు.





గ్రామంలోకి వెళ్లే రహదారిలో ఉన్నరైల్వే బ్రిడ్జి, గాలేరు- నగిరి కాల్వపై ప్రమాదకరంగా ఉన్న వంతెన



కొండకు సమీపంలో ఉన్న శెట్టివారిపల్లె గ్రామం

భయం భయంగా జీవనం.. లక్ష్మీనారాయణ



పుట్టినప్పటి నుంచి కొండప్రాంతంలోనే జీవనం గడుపుతున్నాం, అప్పట్లో ఎటువంటి భయం ఉండేది కాదు. గాలేరు-నగిరి కాల్వ ఏర్పాటు చేయడంతో రోడ్డుపైకి ఎలా వెళ్లాలో తెలియని పరిస్థితి. ఒక పక్క వంకలు, మరో పక్కన రైల్వే బ్రిడ్జి గ్రామానికి దారే లేదు. గ్రామ సమీపం వరకు చిరుతలు వస్తున్నాయి. భయం భయంగా బతకాల్సి వస్తుంది.

న్యాయం చేయండి... సుబ్బరాయుడు



గాలేరు- నగిరి కాల్వ ఏర్పాటు చేయడంలో గ్రామానికే రక్షణ కరువైంది. కాల్వ అవతలి వైపు పంట భూములు ఉన్నాయి. కాల్వ దాటుకొని వెళ్లాలంటే చాలా భయంగా ఉంది. మా పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి మాకు న్యాయం చేయాలి.

ఇంత కష్టం ఎప్పుడులేదు... నాగమ్మ



నాకు ఇంత వయస్సు వచ్చింది, గ్రామానికి ఇంత కష్టం ఎప్పుడు ఎరుగలేదు. పిల్లలు పని మీద గ్రామం విడిచి వెళితే ఇంటికి వచ్చేంత వరకు భయంగా ఉంటుంది. మా కాలం గడిచిపోయింది. పిల్లలను దృష్టిలో పెట్టుకొని గ్రామా న్ని రోడ్డు పైకి పంపండయ్యా.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మంత్రి

రామాపురం, సెప్టెంబరు 23: రాయచోటి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గువ్వల చెరువు పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో సోమవారం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంత్రితో పాటు కలెక్టర్ చామకూరి శ్రీధర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలు కష్టాలు భరించలేక కూటమి ప్రభుత్వానికి భారతదేశంలోనే ఏ పార్టీకి దక్కనన్ని 164 స్థానాలను ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో కేవలం వంద రోజుల్లోనే వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల మన్ననలు పొందడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒకేసారి వెయ్యిరూపాయల పింఛన్ పెంచి ప్రతి నెల 1వ తేదీ నాలుగు వేల రూపాయలు పింఛన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. గతంలో ప్రజలు బాత్‌రూములు కట్టుకోవడానికి కూడా ఇసుక దొరికే పరిస్థితులు లేవని.. నేడు అడిగిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా ఇసుక సరఫరా జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇది మంచి ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గువ్వలచెరువులో అంజనారెడ్డి ఆధ్వర్యంలో గర్భవతులకు చీర, సారె మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, ఆర్డీవో రంగస్వామి, డీపీవో ధనలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు చంద్రమౌళి, రేఖం ఆంజనేయులు, చిట్టి రామసుబ్బయ్య, గ్రామ సర్పంచ్ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తుల నిరసనకు తలొగ్గిన యూసీఐఎల్



రైతుల పొలంలోని కెమికల్ బురదను తొలగిస్తున్న యంత్రాలు

వేముల, సెప్టెంబరు 23: కేకే కొట్టాల గ్రామస్తుల నిరసనకు యురేనియం సంస్థ ఎట్టకేలకు తలొగ్గింది. యురేనియం బాధితులకు 12మందికి 5.62 ఎకరాలకు ఇవ్వాల్సిన సుమారు రూ.2,84,084ల పెండింగ్ బకాయిలను స్థానిక ఆర్డీఓకు అందించారు. ఈనెల 16వ తేదీ యురేనియం పరిశ్రమ నుంచి కేకే కొట్టాల గ్రామ సమీపంలోని టెయిలింగ్ పాండ్‌కు వ్యర్థాలను తరలించే గొట్టపు పైపులు లీకైన విషయం తెలిసిందే. ఆ రోజు నుంచి కొట్టాల గ్రామస్థులు టెయిలింగ్ పాండ్ పైప్‌ల నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలతో పాటు ఇచ్చిన ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని ఆందోళన చేపట్టారు. వీరికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి, మాజీ సర్పంచు శ్రీనాథ్‌రెడ్డిలు మద్దతు ఇచ్చారు. న్యాయం చేసేంత వరకు పోరాడుతామన్నారు. లీకేజీ వల్ల కమికల్ బురదంతా వెళ్లిన రైతుల పొలాలను యురేనియం అధికారులు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అంతవరకు రైతుల పొలాల్లోకి వెళ్లిన కెమికల్ ఉరదను తొలగించేందుకు ఒప్పుకోమని.. బలవంతపు చర్యలకు దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరికలు జారీచేశారు. దీంతో యురేనియం అధికారులు దిగివచ్చారు.

రౌడీ అనే మాట వినిపిస్తే తోలు తీస్తా : డీఎస్పీ

కడప (క్రైం), సెప్టెంబరు 23: కడప నగరంలో ఇక నుంచి రౌడీ అనే మాట వినిపిస్తే తోలు తీస్తామని.. రోడ్లపై అమాయకులపై దాడి చేస్తే సహించేది లేదని... రౌడీషీట్ ఓపెన్ చేస్తామని కడప ఇన్‌చార్జ్ డీఎస్పీ రమాకాంత్ హెచ్చరించారు. నగరంలోని బిల్టప్ సర్కిల్‌లో వారంక్రితం షేక్ మహబూబ్‌బాషా అనే వ్యక్తిని ఏడుగురు వ్యక్తులు వెంటపడి నడిరోడ్డుపై చితగ్గొట్టారు. ఈ కేసుకు సంబంధించి నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. తాలుకా పోలీసుస్టేషన్‌లో సీఐ వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. కడపకు చెందిన మహబూబ్‌బాష బిల్టప్ సమీపంలోని ఓ బార్‌లో కూర్చుని ఒంటరిగా మద్యం సేవిస్తున్నాడు. రామరాజుపల్లె లోహియానగర్‌కు చెందిన గూడూరు రాజగోపాల్ స్నేహితులతో కలిసి అదే బార్‌కు వచ్చారు. ఒంటరిగా ఉన్న మహబూబ్‌బాషాను పక్కకు వెళ్లాలంటూ దాడి చేశారు. దీంతో వారి దెబ్బలు తట్టుకోలేక మహబూబ్ బాషా పరిగెడుతుంటే రాజగోపాల్ అతని స్నేహితులు కలిసి వెంబడించి నడిరోడ్డుపై దాడి చేశారు. ఈ కేసులో నిందితులైన గూడూరు రాజగోపాల్, మహబూబ్‌బాషా, షేక్ నూరుల్లా, శీలం బాలస్వామి ఆలియాస్‌బాలు, షేక్ జిలానీబాషాలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వీరిలో బాలస్వామిపై తాలుకా పోలీసుస్టేషన్‌లో రౌడీషీట్ ఉందన్నారు. నడిరోడ్డుపై రౌడీల్లా ప్రవర్తిస్తూ.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని తెలిపారు.

తమిళనాడు నేరస్థుడు కడపలో అరెస్టు

● చెన్నైలో ఎదురు కాల్పుల్లో మృతి

కడప (క్రైం), సెప్టెంబరు 23: తమిళనాడు రాష్ట్రంలో పలు నేరాల్లో ఉన్న నిందితుడు సీజింగ్ రాజా కడపలో తలదాచుకున్నాడు. ఈ మేరకు సమాచారం రావడంతో అతడిని తమిళనాడు పోలీసులు ఆదివారం రాత్రి కడపలో అదుపులోకి తీసుకుని చెన్నై తీసుకెళ్లారు. ఇతను చెన్నై నీలాంగ్రై వద్ద సోమవారం వేకువజాము పోలీసుల ఎదురు కాల్పులలో హతమయ్యాడు. సీజింగ్ రాజా చెన్నై ఈస్ట్ తాంబరంలో నివసించేవాడు. చెన్నై, పరిసర జిల్లాల్లోనూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ హత్యాయత్నం, దోపిడీలు తదితర నేరాలకు పాల్పడ్డాడు. ఏడుసార్లు గూండా చట్టం కింద అరెస్టయ్యాడు. ఈ నేపథ్యంలో నగరానికి చెందిన బీఎస్పీ నేత ఆమ్‌స్ట్రాంగ్ హత్య జరిగిన తర్వాత తమిళనాట పోలీసులు రౌడీలవేట కొనసాగిస్తున్నారు. కడపలో దాక్కున్న సీజింగ్ రాజాను ప్రత్యేక దళం పోలీసులు అరెస్టు చేసి చెన్నైకి తీసుకెళ్లారు. సోమవారం వేకువజాము వ్యాన్‌లో నీలాంగ్రై ఇస్కాన్ ఆలయ ప్రాంతానికి తీసుకెళ్ళారు. ఓ చోట భూమిలో పాతిపెట్టిన తుపాకులను రాజా తవ్వితీసి, ఊహించని విధంగా ఓ తుపాకీతో పోలీసులపై కాల్పులకు పాల్పడ్డాడు. పోలీసులు హెచ్చరించినా కాల్పులు జరపటంతో సీఐ విమల్ ఆత్మరక్షణ కోసం తుపాకీతో రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. ఈ సంఘటనలో రౌడీ సీజింగ్ రాజా అక్కడికక్కడే మృతి చెందాడు.

వైవీయూలో విద్యార్థికి తేలుకాటు

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 23: వైవీయూలో సోమవారం ఉదయం బాత్‌రూములో తెలుగుశాఖకు చెందిన జయరాజ్ అనేవిద్యార్థికి తేలు కుట్టింది. ఈ విషయం తెలుసుకున్నవిద్యార్థులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా మెస్‌లో విద్యార్థికి తేలు కుట్టినా అధికారులు ఎలాంటి దిద్దుబాటు చర్యలు చేపట్టలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. యూనివర్శిటీలో పారిశుధ్య లోపం వల్లనే తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని విద్యార్థులు మండిపడుతున్నారు.

బండరాయి కింద పడి వ్యక్తి మృతి



బండరాయి కిందపడి మృతి చెందిన మల్లయ్య కాళ్లు బయటికి కనపడుతున్న దృశ్యం, గుట్ట వద్ద గుడికూడిన గ్రామస్తులు, మల్లయ్య (ఫైల్)

రాయచోటిటౌన్, సెప్టెంబరు23: రాయచోటి మండల పరిధిలోని గొర్లముదివేడుకు సమీపంలోని గుట్ట వద్ద గౌనిపల్లి మల్లయ్య (55) అనే వ్యక్తి సోమవారం ప్రమాదవశాత్తు బండరాయి కిందపడి మృతి చెందాడు. పోలీ సుల కథనం మేరకు వివరాల్లోకి వెళితే.. చిన్నమండెం మండలం వండాడి గ్రామం తొట్టికాడ కుర్వపల్లికు చెందిన గౌనిపల్లి మల్లయ్య రాళ్లను కొట్టి అమ్ముకుంటూ జీవనం సాగించేవాడు. అయితే మల్లయ్య ప్రతిరోజు లాగే సోమవారం కూడా రాళ్లు కొట్టేందుకు గుట్టకు వెళ్లగా అక్కడ రాళ్లు కొడు తూ పెద్దబండరాయి కింద మట్టిని తవ్వుతున్న క్రమంలో బండరాయి వచ్చి మీద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు సమా చారం ఇచ్చారు. ఈమేరకు రాయచోటి అర్బన్ సీఐ చంద్రశేఖర్ ఆధ ్వర్యంలో ఎస్‌ఐ నరసింహారెడ్డి, పోలీసు సిబ్బంది అక్కడకు చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దౌర్జన్యంగా రాతిస్తంభాలను పగులగొట్టిన వైసీపీ నేత.. నలుగురిపై కేసు

కాశినాయన సెప్టెంబరు 23: అక్కంపేటకు చెందిన చిన్నపురెడ్డి లక్ష్మీదేవమ్మ తన పొలం చుట్టూ కంచె కోసం నాటించిన రాతి స్తంభాలను దౌర్జన్యంగా పగులగొట్టిన సంఘటనలో వైసీపీ నాయకుడు సిలేకామ్‌పల్లి కొండారెడ్డితో పాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ హను మంతు వివరాల మేరకు... లక్ష్మీదేవమ్మ కుటుంబీకులు అమగంపల్లెకు చెందిన దావీదు వద్ద సర్వేనెంబర్ 1232-ఏ1లో 3.32 ఎకరాలు 99 సంవత్స రాల లీజుకు తీసుకున్నారు. లక్ష్మీదేవమ్మ తన పొలం చుట్టూ కంచె ఏర్పా టు కోసం రాతిస్తంభాలను ఏర్పాటు చేసుకున్నారు. పక్కపొలానికి చెందిన బ్రంహంగారిమఠం మండలం చెంచయ్యగారిపల్లెకు చెందిన వైసీపీ నాయకుడు కొండారెడ్డి కంచె ఏర్పాటు చేయవద్దంటూ అడ్డుపడ్డాడు. నాపొలం చుట్టూ కంచె ఏర్పాటు చేసుకుంటే నీకేంటి అభ్యంతరం అంటూ ఆమె రాతి స్తంభాలను ఏర్పాటు చేసుకున్నారు. కొండారెడ్డి శనివారం రాత్రి అనుచరులు, కుటుంబ సభ్యులతో కలిసి దౌర్జన్యంగా రాతిస్తంభాలను పగులగొట్టి సమీపంలోని బావిలో పడేశాడు. లక్ష్మీదేవమ్మ ఫిర్యాదు మేరకు కొండారెడ్డితో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు.

శ్మశాన స్థలం చూపించాలంటూ శవంతో రాస్తారోకో



నరసింగపల్లె వద్ద రోడ్డుపై శవంతో బైఠాయించిన గ్రామస్తులు

పోరుమామిళ్ల, సెప్టెంబరు 23 : చనిపోయిన వ్యక్తికి ఖననం చేయడానికి స్థలం లేదని.. గతంలో ఉన్న స్థలాన్ని వీఆర్వో తన కుటుంబ సభ్యుల పేరుతో పట్టా చేసుకుని ఆక్రమించాడంటూ నరసింగపల్లెకు ప్రజలు రాస్తారోకో చేశారు. తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి జోక్యం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపిస్తానని తెలపడంతో వారు ఆందోళన విరమించారు. వివరాలిలా.. రంగసముద్రం పంచాయతీ పరిధిలోని నరసింగపల్లెలో సోమవారం సుబ్బయ్య అనే వ్యక్తి చనిపోవడంతో భూస్థాపన సమస్య వచ్చింది. శ్మశానం కోసం గతంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. గ్రామంలో ఎవరు చనిపోయినా శ్మశాన వాటికలో స్థలం లేక ఇబ్బందులకు గురవుతున్నామని.. తాము ఎక్కడ ఖననం చేయాలో చెప్పేంత వరకు రాస్తారోకో విరమించే ప్రసక్తి లేదన్నారు. విషయం తెలుసుకున్న సీఐ శ్రీనివాసులు సంఘటనా స్థలానికి వెళ్లి అక్కడ వారికి నచ్చచెప్పినా ఆందోళన విరమించలేదు. చివరికి తహసీల్దారు సిబ్బందితో వచ్చి భూస్థాపితం చేసేందుకు స్థలం చూపించడంతో శాంతించారు. రికార్డులు పరిశీలించి శాశ్వత శ్మశాన వాటిక పరిష్కారానికి కృషి చేస్తానని తెలపడంతో రాస్తారోకో విరమించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

సంబేపల్లె, సెప్టెంబరు 23: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 విభా గంలో జరిగిన క్రీడా పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి కి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ షామీర్‌బాషాలు తెలిపారు. సెప్టెంబరు 12వ తేదీ ప్రొద్దుటూరు జార్జ్ క్లబ్‌లో జరిగిన యోగా పోటీల విభాగంలో ప్రవీణ్‌కుమార్, అహమ్మద్, జశ్వంత్‌లు ఎంపికైనట్లు తెలిపారు. ఏపీఎస్ఆర్‌డబ్ల్యు గండి క్షేత్రంలో ఈనెల 13వ తేదీ జరిగిన రగ్బీ పోటీల్లో వెన్నెల, నెట్‌బాల్ విభాగంలో నరేంద్రనాయక్ ప్రతిభ చూపి ఎంపికయ్యారన్నారు. 17వ తేదీ కడప స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగిన మాడరన్ పెంటాతలెన్ గేమ్స్‌లో శర్వాణి, రూహిన్, లోకేశ్‌బాబు, గణేశ్, స్విమ్మింగ్ పోటీల విభాగంలో నాగేంద్ర నాయుడు, వై.లోకేశ్‌బాబు, గణేశ్‌లు 20వ తేదీ మేధా డిఫెన్స్ అకాడమీలో జరిగిన బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో గౌరీగణేశ్, మల్లికాంబ్ పోటీలో సాయిచందు ఉత్తమ ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు తెలియజేశారు.

మున్సిపల్ కార్పొరేషన్ మేనేజరుగా షకీల్ అహ్మద్



కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 23 : కడప మున్సిపల్ కార్పొరేషన్ మేనేజరుగా షకీల్ అహ్మద్‌బాధ్యతలు చేపట్టారు. గత సర్వసభ్య సమావేశంలో ఆయనకు పదోన్నతినిస్తూ సర్వసభ్య సమావేశం తీర్మానించింది. ఇందులో భాగంగానే ఆయన బాధ్యతలు చేపట్టారు. 1993లో జూనియర్ అసిస్టెంటుగా చేరి సీనియర్ అసిస్టెంటుగా, సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టి పదోన్నతిపై మేనేజరు అయ్యారన్నారు.

'పెండింగ్ వేతనాలు ఇవ్వాలి'

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 23 : ప్రభుత్వ పాఠశాలల ఉద్యోగుల పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలి ఏఐటీయూసీ ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ బాదుల్లా, ఉపాధ్యక్షుడు చాంద్‌బాషా, కార్యదర్శి మద్దిలేటి డిమాండ్ చేశారు. డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జీతాలు అందక చిరుద్యోగులు విలవిల్లాడుతున్నారన్నారు.

'అక్రమంగా మట్టిని తరలించడం దారుణం'

పులివెందుల టౌన్, సెప్టెంబరు 23 : ప్రభుత్వ భూముల్లో అనుమతి లేకుండా మట్టిని తరలించడం దారుణమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి సోమవారం పులివెందుల తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు.పులివెందుల మండలంలోని వేలమవారిపల్లె, మోట్నూతలపల్లె ప్రభుత్వ భూముల్లో మట్టిని ఎక్సకవేటర్, హిటాచిలతో భారీ స్థాయిలో తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. అలాగే వెలమవారిపల్లెలో విధులు నిర్వహిస్తున్న ఒక రెవెన్యూ అధికారి లోపాయికారి ఒప్పందాలతో ప్రభుత్వస్థలాలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన తహసీల్దారును కోరారు.

మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవు: తహసీల్దార్

పులివెందుల మండల పరిధిలోని వేలవారిపల్లె, మోట్నూతలపల్లె తదితర గ్రామాలపరిధిలో కొంత మంది ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా మట్టి తరలిస్తున్నారని తమకు ఫిర్యాదులు అందుతున్నాయని, కఠిన చర్యలు తప్పవని తహసీల్దారు నజీర్ అహ్మద్ హెచ్చరించారు. స్థానిక తహసీల్దారు కార్యాలం నందు సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆ పాపం వైసీపీ నాయకులదే: సీపీఐ

కడప (సెవెన్‌రోడ్స్), సెప్టెంబరు 23 : యురేనియం పాపం వైసీపీ నాయకులదేనని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో చంద్ర మాట్లాడారు. యురేనియం కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో వేముల మండలంలో తుమ్మలపల్లి వద్ద నిర్మించిన యురేనియం ఫ్యాక్టరీ నుంచి యురేనియం శుద్ధి చేసిన తరవాత విడుదలయ్యే వ్యర్థాలను భూమిలో కలవకుండా, ఏ మాత్రం భద్రత లేని టైలింగ్ పాండ్ నిర్మించారు. నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల యురేనియం వ్యర్థాలను భూమిలో ఇంకి ఆ ప్రాంతంలోని నీటిలో కలపడం ద్వారా మబ్బుచింతలపల్లె, తుమ్మలపల్లె, కేకేకొట్టాల, భూమయ్యగారిపల్లె, రాచకుంటపల్లె గ్రామాల్లో భూగర్భజలాలు కలుషితమై సాగునీటిలో యురేనియం అవశేషాలు కలిసి రోగాల బారిన పడేస్తున్నాయన్నారు.

ఉచిత తిల తర్పణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

కడప (కల్చరల్), సెప్టెంబరు 23: పితృదేవతల ఆశీర్వాద కృపకు పాత్రులయ్యే బ్రాహ్మణుల సౌకర్యార్థం వచ్చే అక్టోబర్ 2వ తేదీ ఉదయం 10 గంటలకు నగర చిన్నచౌక్ బైపాస్ రోడ్డులోని గాయత్రి సదనంలో ఉచిత తిల తర్పణ కార్యక్రమం తలపెట్టినట్లు బ్రాహ్మణ సమాఖ్య, అర్చక పురోహిత సంఘం, జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు తెలిపారు. సోమవారం స్థానిక బ్రాహ్మణవీధిలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయా సంఘాల నాయకులు డాక్టర్ గోపీనాథ్, పిడతల గోపాలకృష్ణశర్మ, శశిధర్‌శర్మ, జి.వి. శివరావ్, శ్రీనివాసులు, ప్రసాద రావు, మాట్లాడారు.

ఇది రైతుల పక్షపాతి ప్రభుత్వం: ఎమ్మెల్యే







వల్లూరు: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్రిష్ణచైతన్యరెడ్డి... సింహాద్రిపురం: ప్రజలతో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి... చెన్నూరు: మాట్లాడుతున్న ఎంపీడీఓ

వల్లూరు, సెప్టెంబరు 23 : రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని, అందుకే తమ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే క్రిష్ణచైతన్యరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అంబవరం గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల కోసం ఈ ప్రభుత్వం పలు రకాల కార్యక్రమాలు చేపడుతోందన్నారు. వల్లూరు, కమలాపురం మండలంలోని చెరువులకు నీరు నింపి సాగు నీటి కొరత లేకుండా చూస్తామన్నారు. అంబవరం గ్రామ పంచాయతీలో రోడ్లు, డ్రైనేజీలకు రూ.40లక్షలు కేటాయించినట్లు తెలిపారు. 'మీకు ఏం కావాలో తెలపండి, సహకరిస్తాం' అని ఎమ్మెల్యే ప్రజలకు భరోసా ఇచ్చారు. కొందరు రోడ్లు బాగాలేవని, రైల్వే గేటుతో ఇబ్బందులు పడుతున్నామని తెలుపగా ఆయా సమస్యలను తీరుస్తామన్నారు. ఫ్లైవర్ నిర్మాణం కోసం సీఎంతో చర్చిస్తామన్నారు. అనంతరం అంబవరం అంగన్వాడీని పరిశీలించారు. అనంతరం పొలంబడి పోర్టల్‌ను విడుదల చేశారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా టీజీపల్లె కమలాపురం జనసేన ఇన్‌చార్జ్ వేణుగోపాలరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి క్రిష్ణకిశోర్, తహసీల్దారు వెంకటలక్ష్మి, ఎంపీడీఓ జయశ్రీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, పీఆర్ లతో పాటు మండల టీడీపీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, నల్లపురెడ్డిపల్లె రామసుబ్బారెడ్డి, వై.శివారెడ్డి, క్రిష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, జయసుబ్బారెడ్డి, శివారెడ్డి, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సంక్షోభంలోనూ అద్భుత పాలన

సింహాద్రిపురం, సెప్టెంబరు 23: ఆర్థిక సంక్షోభంలోనూ అద్భుత పాలన అందించడం ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని, అందుకే ఇది మంచి ప్రభుత్వమని టీడీపీ నేత, మాజీ జెడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని హిమకుంట్ల గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా గడప గడపకూ తిరిగి ప్రజలకు కరపత్రాలు అందించారు. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగించడం సంతోషించతగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఈఓపీఆర్డీ పద్మనాభరెడ్డి, టీడీపీ అభిమానులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

చెన్నూరు, సెప్టెంబరు 23 : రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలన్న ధ్యేయంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎంపీడీఓ సుబ్రమణ్యశర్మ అన్నారు. సోమవారం చెన్నూరు గ్రామ పంచాయతీ ఆవరణంలో 'ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే..' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సభలో కరపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ సురేశ్‌బాబు, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడివ్వ, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, జిల్లా బలిజ సంఘం నాయకులు ఆకులప్రసాద్‌బాబు, మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ శివారెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, షబ్బీర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

ఇది పేదల ప్రభుత్వం

వేముల, సెప్టెంబరు 23: చంద్రన్న ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఎమ్మెల్సీ బీటీ నాయుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి బీటెక్ రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి అన్నారు. గొల్లలగూడూరులో ఇది మంచి ప్రభు త్వం కార్యక్రమం నిర్వహించారు. పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో అందిన కాడికి దోచుకున్నారన్నారు.

అచ్చవెల్లిలో...



మహిళలకు పసుపు కుంకుమ అందిస్తున్న ఎంపీడీఓ

పులివెందుల రూరల్, సెప్టెంబరు 23: మండలంలోని అచ్చవెల్లిలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ వెంకటేశ్, సీడీపీఓ శ్రీలత, ప్రజాప్రతినిధులు కరపత్రాలు విడుదల చేశారు.

అంకాళమ్మగూడూరులో...



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

సింహాద్రిపురం, సెప్టెంబరు 23: అంకాళమ్మగూడూరులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నేతలు, అధికారులు గడప గడపకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎన్డీఏ ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలును వివరించారు. సింహాద్రిపురం టీడీపీ మండల ఇన్‌చార్జ్ మారెడ్డి జోగిరెడ్డి, టీడీపీ సీనియర్ నేత, వేంపల్లి టీడీపీ పరిశీలకులు రఘునాథరెడ్డి పోస్టర్‌ను ఆవిష్కరించారు.

కూటమి వంద రోజుల పాలనను ప్రజలు హర్షిస్తున్నారు: ఎమ్మెల్యే మాధవి

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 23 : టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వంద రోజుల పాలన చూసి ప్రజలు హర్షిస్తున్నారని ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం 12వ డివిజను చిన్నచౌకు మణిభూషణ్‌రెడ్డి కార్యాలయం నుంచి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షోభంలోనూ సంక్షేమం అందిస్తోందన్నారు. టీడీపీ నాయకులు గంగిరెడ్డి, జయరాం, జయచంద్రనాయుడు, రాజేశ్వరనాయుడు, సురేశ్, నాగలింగమయ్య, వెంకటరాజు పాల్గొన్నారు.

దేశం మెచ్చేలా వంద రోజులపాలన: దేశం మెచ్చేలా కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన అందించిందని ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం గురుకుల్ విద్యాపీఠ్ సమీపంలో స్వర్ణాంధ్ర 2047 వార్డుసభలను నిర్వహించారు. టీడీపీ నాయకులు పలువురు పాల్గొన్నారు



ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

సైబర్ నేరాల పట్ల అవగాహన అవసరం

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 23: సాంకేతిక యుగంలో సామాజిక మాధ్యమాల వినియోగం పట్ల అవగాహనతోనే ఆర్థికంగా నష్టపోకుండా ఉండగలుగుతామని వైవీయూ వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం యూనివర్సిటీ అన్నమాచార్య సెనెట్ హాలులో సైబర్ సెక్యూరిటీపై ప్రిన్సిపాల్ పద్మ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతికత పెరిగే కొద్దీ సైబర్ క్రైమ్ పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తుందన్నారు. మాధ్యమాలను వినియోగించే క్రమంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలియని యాప్‌లను క్లిక్ చేయకూడదన్నారు. భారతదేశంలో ప్రధాన సైబర్ నేరాల గురించి వివరించారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ సునీత, డాక్టర్ కోట మృత్యుంజయరావు, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

దుకాణాలలో తక్కెడలు తనిఖీ

చెన్నూరు, సెప్టెంబరు 23 : మండలంలోని అన్ని చౌక దుకాణాలకు సంబంధించిన తక్కెడలను జిల్లా తూనికలు కొలతల అధికారి రమేశ్‌రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో చౌక దుకాణాల్లో బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు కొలిచే తక్కెడలు తీసుకువచ్చి వాటిని తనిఖీ చేశారు. కార్యక్రమంలో తూనికలు తనిఖీల శాఖ సిబ్బంది మహేశ్, అన్వర్‌బాషా సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 23 : రాష్ట్రంలో విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాహుల్ రవి డిమాండ్ చేశారు. సోమవారం కడప కలెక్టరేట్‌లో జేసీ అదితిసింగ్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, అభినయ్, నాగేంద్ర, పండు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

వేంపల్లె, సెప్టెంబరు 23: వేంపల్లెపాపాఘ్ని నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు సీఐ సురేష్‌రెడ్డి తెలిపారు. తనిఖీలు నిర్వహిస్తుండగా పులివెందుల రోడ్డులో ఇసుక టిప్పర్‌ను కనిపంచడంతో సీజ్ చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు పెట్టినట్లు సీఐ తెలిపారు. ఎస్ఐ తిరుపాల్ నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

సీకేదిన్నె, సెప్టెంబరు 23: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని మండల విద్యాశాఖాధికారులు వెంకటరామిరెడ్డి, రమాదేవి తెలిపారు. మండల కేంద్రమైన చింతకొమ్మదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్‌జీఎఫ్ఐ క్రీడలు మండల స్థాయి ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, యోగా, అండర్-14, అండర్-17 విభాగాల్లో బాలబాలికలకు ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో కూడా ప్రతిభ చాటాలన్నారు.

వామపక్ష కార్మిక, రైతు సంఘాల నిరసన

కడప (సెవెన్‌రోడ్స్), సెప్టెంబరు 23 : ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై వామపక్ష కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కడప కలెక్టరేట్ ఎదుట బ్లాక్ డే నిరసన నిర్వహించారు. వామపక్ష కార్మిక, రైతు సంఘాల నాయకుడు బి.మనోహర్, వేణుగోపాల్, దస్తగిరిరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు మాట్లాడారు. కార్మిక సంఘాల నాయకులు శ్రీనివాసులరెడ్డి, బాదుల్లా, వెంకటసుబ్బయ్య, చంద్రరెడ్డి, మద్దిలేటి, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

మాజీ డిప్యూటీ సీఎం సోదరుడికి నోటీసులు

● విచారణకు హాజరైన అహ్మద్‌బాషా

కడప (క్రైం), సెప్టెంబరు 23 : తాలుకా పోలీసుస్టేషన్‌లో 2023 సంవత్సరంలో కేసులకు సంబంధించి మాజీ డిప్యూటీ సీఎం సోదరుడు అహ్మద్‌బాషాకు తాలుకా పోలీసులు 41ఏ నోటీసులు జారీ చేశారు. దీంతో ఆయన సోమవారం తాలుకా పోలీసుస్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. సోమవారం కావడంతో గ్రీవెన్స్‌సెల్ ఫిర్యాదులు, జనరల్ ఫిర్యాదులు ఎక్కువ రావడంతో పోలీసులు విచారణకు రేపు రావాలని సూచించడంతో వారు తిరిగి వెళ్లిపోయారు. నేడు విచారణకు హాజరు కానున్నట్లు తెలుస్తుంది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కడప (క్రైం), సెప్టెంబరు 23 : కడప నగరం బుడ్డాయపల్లె వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయపడినట్లు రిమ్స్ పోలీసులు తెలిపారు. కడప ఓం శాంతినగర్‌కు చెందిన శివప్రసాద్ ద్విచక్ర వాహనంపై బుడ్డాయపల్లెకు వెళుతుండగా రాజంపేట నుంచి కడప వైపు వస్తున్న కారు ఢీకొనడంతో శివప్రసాద్‌కు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వైవీయూను సందర్శించిన కర్నూలు ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 23 : కర్నూలు కేవీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు బొటానికల్ గార్డెన్‌ను సందర్శించారు. అంతరించిపోతున్న జీవజాతులు అరుదైన మొక్కలను బొటానికల్ గార్డెన్‌లో సంరక్షించే విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కర్నూలు డిగ్రీకళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సునీత, డాక్టర్ డేవిడ్, డాక్టర్ రంగారెడ్డి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పంటల సందర్శన

పెండ్లిమర్రి, సెప్టెంబరు 23: ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగుచేసిన పంటలను మాలి దేశస్థులు సోమవారం పరిశీలించారు. గ్రామ సంఘాలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులతో చర్చించారు. ఐజీగార్ల్ అకాడమీ ఏఓ శివారెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్‌కుమార్, ఏఓ ఓబులేస్ పాల్గొన్నారు.

టీటీడీని అపవిత్రం చేసిన వారిని శిక్షించాలి

● జనసేన జిల్లా నాయకుడు తుంగా రమణయ్య



మాట్లాడుతున్న జనసేన నేత తుంగా రమణయ్య

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 23 : టీటీడీని అపవిత్రం చేసిన వారిని కఠినం గా శిక్షించాలని జనసేన జిల్లా నాయకుడు తుంగా రమణ య్య డిమాండ్ చేశా రు. సోమవారం కడప నగరం విశ్వప్రగతి చిట్స్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ప్రసిద్ధిగాంచిన తిరుమల వెంకటేశ్వరస్వామి కోట్ల మందికి ఆరాధ్య దైవమని, అలాంటి తిరుమలను అపవిత్రం చేసిన వారు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశా రు. దేవస్థానంలో అన్యమతస్థులు పనిచేస్తున్నారని, వారిని తక్షణం తొలగించాలన్నారు. లడ్డులో కల్తీ నెయ్యి కలిపిన దోషులను ప్రజల ముందు పెట్టాలన్నారు. జనసేన అధినేత పవన్ దీక్షకు జిల్లా జనసేన నాయకత్వం సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఉంగరాల విజయకుమార్,నాగరాజు, చార్లెస్, రవి, సిద్దార్థ పాల్గొన్నారు.

లడ్డూ అపవిత్రంపై నిరసన

సీకేదిన్నె, సెప్టెంబరు 23: తిరుమల లడ్డూను అపవిత్రం చేయడం పట్ల హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. చింతకొమ్మదిన్నె మండలం కొలుములపల్లె కృష్ణాపురం రామాలయం, పడిగెలపల్లి గ్రామాల్లో ప్రజలు నిరసన వ్యక్తం చేశారు.

డిప్యూటీ సీఎంకు సంఘీభావంగా దీక్ష



దీక్షలో కూర్చున్న సుంకర శ్రీనివాస్

కడప (సెవెన్‌రోడ్స్), సెప్టెంబరు 23 :ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన దీ క్షకు మద్దతుగా జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటరు, కడప ని యోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ సుంకర శ్రీనివాస్ సంఘీభావంగా సోమవారం మద్దతు తెలిపారు. తిరుమల లడ్డూ కల్తీకి నిరసన తెలుపుతూ ప్రాయశ్చిత్త సనాతన ధర్మ పరిరక్షణ సంఘీభావ దీక్షలో పాల్గొన్నారు. మొదట దేవుని కడపలో సోమేశ్వరస్వామి సన్నిధిలో రుద్రాభిషేకం జరిపించారు.అనంతరం లక్ష్మి వెంకటేశ్వరస్వామి సన్నిధిలో దీక్షలో కూర్చున్నారు. నగర అధ్యక్షుడు బోరెడ్డి నాగేంద్ర, కమలాపురం నియోజకవర్గ పీఏసీ వేణుగోపాల్‌రెడ్డి, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బసెట్టి స్వరూప్, జనసేన నాయకులు గోపి, మహేశ్, అక్కాయపల్లె వెంకటేశ్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీల్లో ప్రక్షాళన చేయాలని లోకేశ్‌కు లేఖ

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 23 : రాష్ట్రంలో ఉన్న ట్రిపుల్ ఐటీ కళాశాలల్లో మెస్‌ల పనితీరు, అలాగే క్యాంపస్‌లను ప్రక్షాళన చేయాలని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు లేఖ రాశారు. మెస్‌లలో మసూరి రకం బియ్యం వాడాలని టెండర్ల కండీషన్‌లో ఉన్నప్పటికీ, కాంట్రాక్టర్లు రేషన్ డీలర్ల వద్ద బియ్యం సేకరించి వాటిని పాలిష్ చేసి విద్యార్థులకు పెడుతున్నారన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆర్థిక నష్టంతో పాటు విద్యార్థులకు ఆరోగ్యపర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ప్రభుత్వమే పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం కళాశాల హాస్టళ్లకు సరఫరా చేసి బియ్యం కాకుండా మిగతా వాటికి టెండర్లు పిలవాలన్నారు. నిపుణులతో అన్ని మెస్‌లలో ఉన్న బియ్యాన్ని తనిఖీ చేయించాలని కోరారు. అలాగే క్యాంపస్‌లో విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కళాశాల వద్ద పోలీసు అవుట్ పోస్టును ఏర్పాటు చేయాలన్నారు.

సహజవనరులను సంరక్షిద్దాం



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్సీ, తదితరులు

పులివెందుల రూరల్, సెప్టెంబరు 23: సహజవనరులను సంరక్షిద్దాం అంటూ వివిధ పార్టీల నాయకులు, అధికారులు పేర్కొన్నారు. పులివెందులలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. పులివెందుల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుంచి శ్రీరామహాల్ సర్కిల్ మీదుగా పార్నపల్లె రోడ్డు, పూలంగళ్ల సర్కిల్, బోలేవార్డు మీదుగా కడప సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు చేతబట్టి 'ప్రకృతి వనరులు దేశానికి వరాలు, సహజవనరులను సంరక్షిద్దాం, పచ్చదనాన్ని పెంచుదాం.. ప్లాస్టిక్‌ను నిషేది ద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం' అంటూ నినాదాలు చేశారు. పూలంగళ్ల వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాముడు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, బీజేపీ నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవ గొప్పది

పారిశుధ్య కార్మికుల సేవ గొప్పదని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో సోమవారం పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు.

వైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కమలాపురం రూరల్, సెప్టెంబరు 23: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం పారిశుధ్య కార్మికులకు నిర్వహించిన వైద్యశిబిరానికి ఎమ్మెల్యే క్రిష్ణచైతన్యరెడ్డి హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రధాని మోదీ ఇలాంటి వైద్యసేవలు అందించడం అభినందనీయమన్నారు. అనునిత్యం మురికిలోనే ఉంటూ ప్రజాసేవకే అంకితమై సేవలందించే సఫాయి పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ప్రభుత్వం తరఫున సహాయ సహకారం అందించాలన్నారు. వైద్యశిబిరం డాక్టర్ నరోత్తమరెడ్డి, డాక్టర్ కావ్య, గైనకాలజిస్ట్ ప్రొద్దుటూరు డాక్టర్ బాలగురప్ప, ఈ అండ్ టి వేంపల్లె డాక్టర్ రామ్మోహన్, ఆర్తో డాక్టర్ తేజస్విని సంధ్యారాణి పాల్గొన్నారు.



అన్నదాతను ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

● నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి



పులివెందులలో పొలం పిలుస్తోంది పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి తదితరులు

పులివెందుల టౌన్, సెప్టెంబరు 23: అన్నదాతను ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అందుకే తమ ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి అన్నారు. సోమవారం పులివెందుల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళ, బుధవారం వ్యవసాయాధికారులు, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు పొలాలను పరిశీలించి రైతులను కలిసి వారికి తగిన అవగాహన కల్పిస్తారన్నారు. ఉత్పత్తులకు సరైన మద్దతు ధర కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన చేసిందన్నారు. రోజుకు రెండు గ్రామాల చొప్పున ఉదయం పొలాల క్షేత్ర సందర్శన, మధ్యాహ్నం గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయాధికారి సునీల్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ అధికారులు చెన్నారెడ్డి, రమేశ్, నాగలక్ష్మి పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే 'పొలం పిలుస్తోంది': ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

పులివెందుల రూరల్,సెప్టెంబరు 23:వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్సీ స్వగృహంలో పులివెందుల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ చేతులమీదుగా పొలంపిలుస్తోంది పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు.

వేములలో పొలం పిలుస్తోంది

పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్‌రవి) చేతులమీదుగా ఏడీఏ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు మరింత అవగాహన కోసమే: ఏఓ

లింగాల, సెప్టెంబరు 23: క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడం కోసమే పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి (ఎంఏఓ) రమేష్ తెలిపారు. పెద్దకుడాల సచివాలయంలో మండల ప్రత్యేకాధికారి మురళిమోహన్‌రెడ్డి, ఎంపీడీఓ లోకేశ్వర్‌రావు, తహసీల్దార్ చేతులమీదుగా పోస్టర్లను విడుదల చేశారు. టీడీపీ మండల నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, సంజీవరెడ్డి, రైతు సేవ కేంద్రం సిబ్బంది మౌనిక రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయిక్రిష్ణ బదిలీ

ప్రొద్దుటూరు,సెప్టెంబరు 23 : ప్రొద్దుటూరు మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా వున్న మాలేపాటి సాయి క్రిష్ణ ధర్మవరం మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కడప పబ్లిక్ హెల్త్ ఈఈ చెన్నకేశవరెడ్డి మున్సిపల్ ఈఈగా ప్రొద్దుటూరుకు రానున్నారు. ఆమేరకు పబ్లిక్ హెల్త్ ఈఎన్‌సీ ఉత్తర్వులు ఇచ్చారు. అలాగే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా వున్న మునిరత్నం కడప కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కడప ఏసీపీ నాగరాజు ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి రానున్నారు. టౌన్‌ప్లానింగ్ అసిస్టెంట్‌గా జి.చంద్రమోహన్ అనంతపురం ఆర్‌డీ కార్యాలయం నుంచి ప్రొద్దుటూరుకు రానున్నారు. మెప్మావిభాగంలో సీవోలు రమణారెడ్డి జమ్మలమడుగు మున్సిపాలిటీకి బదిలీ కాగా నాగలక్ష్మి పులివెందుల మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. ఇక్కడ వున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ భాస్కర్ జమ్మలమడుగుకు బదిలీకాగా కడప నుంచి యూసఫ్ ఆపరేటర్‌గా ప్రొద్దుటూరుకు రానున్నారు. జమ్మలమడుగు నుంచి సీవోలు రసూలమ్మ, ఉషా ప్రొద్దుటూరు కు బదిలీ పై రానున్నారు. ఆమేరకు జిల్లా మెప్మా పీడీ ఆదేశాలు జారీ చేశారు.

విభిన్న ప్రతిభావంతులు పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

ప్రొద్దుటూరు టౌన్, సెప్టెంబరు 23: విభిన్న ప్రతిభావంతులు తమకు అవసరమైన పరికరాల కోసం ఈనెల 26, 27 తేదీల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆల్‌ఆఫ్‌యూ దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, చలపతిరావు పేర్కొన్నారు. అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో 26, 27 తేదీల్లో ప్రత్యేక శిబిరం నిర్వహించి విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన పరికరాలకోసం దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. వారు ఆధార్‌కార్డు, యూడీఐ కార్డు, సదరన్ సర్టిఫికెట్, రెండు పాస్‌పోర్టుసైజు ఫొటోలతో హాజరు కావాలని పేర్కొన్నారు.

ఉత్కంఠ భరితంగా భూముల వేలం పాట

పెద్దముడియం, సెప్టెంబరు 23 : మండల పరిధిలోని పెద్దపసుపుల గ్రామంలో మాదవరాయస్వామి దేవాలయం ఆవరణలో సోమవారం ఉదయం భూముల కౌలు వేలం పాట ఉత్కంఠ భరితంగా సాగింది. జమ్మలమడుగు వంకధార సుబ్బయ్య సత్రం భూము వేలం పాటను దేవదాయశాఖ అధికారులు నిర్వహించారు. వంకధార సుబ్బయ్య సత్రం భూముల వేలం పాటను పెద్ద పసుపులలో నిర్వహించారు. 489/1 సర్వేనెంబరు గల పది ఎకరాల 40 సెంట్లు విస్తీర్ణం గలభూమికి అధికారుల వేలం పాట నిర్వహించారు. పెద్దపసుపుల గ్రామానికి చెందిన తులసిరెడ్డి ఈ వేలం పాటలో రూ.2.57 లక్షలు పాట పాడి 3 సంవత్సరాల కాలానికి భూములు దక్కించుకున్నారు. రూరల్ సీఐ వేణుగోపాలరెడ్డి, పెద్దముడియం ఎస్ఐ సుబ్బారావు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ఉప ముఖ్యమంత్రికి మద్దతుగా జనసేన నాయకుల దీక్ష



బద్వేలు, సెప్టెంబరు 23: పుణ్యక్షేత్రమైన తిరుమల దేవస్థానంలో గత వైసీపీ హయాంలో లడ్డూ అపవిత్రంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ 11 రోజుల పాటు దీక్షలను చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి బసివి రమేష్ దీక్షను చేపట్టారు. ఈయనతో పాటు చిన్నసుబ్బారావు, నాగార్జున, నరసింహ, కుప్పాల మురళి, తరుణ్, వెంకటసుబ్బయ్య తదితరులు ఈ దీక్షలో పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా నాగేశ్వర్‌రావు

బి.కోడూరు, సెప్టెంబరు 23 : బి.కోడూరు మండల ప్రత్యేక అధికారిగా ఎ.నాగేశ్వర్‌రావును ఉన్నతాధికారులు నియమించినట్లు ఎంపీడీవో భాస్కర్‌రావు పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయాధికారిగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వర్‌రావును బి.కోడూరు స్పెషల్ ఆఫీసరుగా నియమించినట్లు ఆయన తెలిపారు. సోమవారం బాధ్యతలు చేపట్టి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు.

ఆర్థిక సాయం



కాశినాయన సెప్టెంబరు23: చెన్నారెడ్డిపల్లెకు చెందిన గుడిమె జయరాజు కూతురు శ్రావ్య ఎమ్మెస్సీ చదువు కోసం రంపాడు మాజీ సర్పంచ్ బి.రాజనారాయణరెడ్డి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఆమేరకు సోమవారం రాజనారాయణరెడ్డి స్వగ్రామమైన పిట్టిగుంటలో శ్రావ్య తండ్రి జయరాజుకు డబ్బు అందజేశారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

వైరు చోరీపై ఫిర్యాదు

ముద్దనూరు సెప్టెంబరు23:మండల పరిధి సాయినగర్ కాలనీలోని గ్రామ పంచాయతీ తాగునీటి మోటార్ల వైరు చోరీపై సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఈవోపీఆర్డీ వీరభద్రుడు తెలిపారు.మోటార్ ఆపరేటర్ తెల్లవారుజామున నీళ్లు వదిలేందుకు వెళ్లి చూడగా రెండు మోటార్ల వైర్లు దొంగలు కత్తరించుకుని తీసుకెళ్లినట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

బద్వేలు, సెప్టెంబరు 23 : ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి బద్వేలులో ఆటో స్టాండ్‌లను ఏర్పాటు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బాలు, ఏరియా కార్యదర్శి పి.వి. రమణ తెలిపారు. సోమవారం ఏఐటీయూసీ బద్వేలు పట్టణ సమితి సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నేతలు పాల్గొన్నారు.

అల్లికలలో గిన్నిస్ రికార్డు

జమ్మలమడుగు, సెప్టెంబరు 23: జమ్మలమడుగు పట్టణానికి చెందిన జి.అశోక్ రెడ్డి, శ్రీతేజ దంపతుల కుమార్తె జి.రితిక గిన్నిస్ బుక్ వరల్డ్ సాధించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. 22వ తేదీ వైజాగ్ లోని వెంకోజీ ప్యాలెస్‌లో మహిళా మనోవికాస్‌లో గిన్నిస్‌బుక్ వరల్డ్‌రికార్డులో 400 మంది చిన్నారులు అల్లికల విభాగంలో పాల్గొన్నారు.

గొలుసు అపహరణ

ప్రొద్దుటూరు ,సెప్టెంబరు 23 : జిన్నా రోడ్డులో నివాసముంటున్న మునెమ్మ కూరగాయలు కొనక్కోని ఇంటికి తిరిగి వెళుతుండగా మోటారు బైక్‌నుంచి గుర్తుతెలియని దుండగుడు గొలుసు లాక్కెళ్లాడు. సుమారు 2.5 తులాల బంగారు గొలుసును లాక్కెళ్ళే క్రమంలో వృద్ధురాలు క్రిందపడి పోయి కాలికి గాయం అయింది. టూటౌన్ పోలీసు స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వంతోనే మంచి రోజులు







ప్రొద్దుటూరు... మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మైదుకూరు...గుడిపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, ఎర్రగుంట్ల...బ్రోచర్‌ను విడుదల చేస్తున్న భూపేశ్‌రెడ్డి

ప్రొద్దుటూరు,సెప్టెంబరు 23 : కూటమి ప్రభుత్వంతోనే ఏపీ ప్రజలకు మంచి రోజులు వచ్చాయని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని గోపవరం పంచాయతీలోని భగత్ సింగ్‌కాలనీ లో ఇది మంచి ప్రభుత్వం వందరోజుల పాలన పై ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు సీఎం సురేశ్ నాయుడు, నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్లు వీఎస్ ముక్తియార్, ఆసం రఘురామిరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఈవీ సుధాకర్ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు బోడేల బాబుల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, బచ్చల ప్రతాప్, జీసీ పుల్లయ్య పాల్గొన్నారు.

మైదుకూరు..: పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నంద్యాలంపేటలో మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని 8,9,11 మరియు 13 వార్డులల్లో పట్టణ టీడీపీ అధ్యక్షులు దాసరి బాబు ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. నాయకులు ధనపాల జగన్, కటారుక్రిష్ణ, రవింద్ర,కోన సుబ్బారావు, పిచ్చపాటి పాల్గొన్నారు.

దువ్వూరు(మైదుకూరు)..: ఐదేళ్ళుగా అధికారంలో వైసీపీ రక్తం ప్రవహించిందని, ఇప్పటికీ కొన్ని చోట్ల అలాగే ఉందని. వారి పనితీరు మార్చుకోవాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అధికారులపై మండిపడ్డారు. సోమవారం సాయంత్రం దువ్వూరుమండలంలోని గుడిపాడులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల..: రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని టీడీపీ ఇన్‌చార్జి సి.భూపేశ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఇది మంచి ప్రభుత్వంలో భాగంగా వలసపల్లె గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.గంగమ్మ, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, ఈవోపీఆర్డీ రంతుల్లయ్య, ఎన్డీయే మండల ఇన్‌చార్జి మధుసూదన్‌రెడ్డి, టీడీపీ మండల ఇన్‌చార్జి మేకల మోహన్‌రెడ్డి, భీమచర్ల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఇల్లూరులో ఇది మంచి ప్రభుత్వం..: మండల పరిధిలోని ఇల్లూరులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ సుజల స్రవంతి ఉచిత తాగునీటి మినరల్ వాటర్ ప్లాంటును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భం గా కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఎన్డీయే కూటమి మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు మేకల మోహన్‌రెడ్డి, జనసేన కో-ఆర్డినేటర్ జగదీష్, మాజీ సర్పంచ్ బంగారుమునిరెడ్డి పాల్గొన్నారు.

బద్వేలుటౌన్..: రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగుతోందని టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ కుమార్‌రెడ్డి, బీజేపీ నేత రోశన్న పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె, తిప్పనపల్లె, ప్రగతినగర్, కుమ్మరికొట్టాలు, యానాదికాలనీ తదితర వార్డుల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీచేస్తూ, వంద రోజుల్లో చంద్రబాబు చేపట్టిన సంక్షేమ అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. అనంతరం స్వర్ణాంధ్ర వాల్‌పోస్టర్లను విడు దల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నరసింహారెడ్డి, ఆర్డీఓ చంద్రమౌళి, తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, మిత్తికాయల రమణ, జీవీ సుబ్బారెడ్డి, నరసింహ నాయుడు, మహేశ్వరరెడ్డి, చెన్నారెడ్డి, జగదీశ్వరరెడ్డి, శివ, రామానాయుడు, మురళీ, పెంచలయ్య, బుజ్జి, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దముడియం..: మండలపరిధిలోని ఉలవపల్లె, జె.కొత్తపల్లె గ్రామాల్లో సోమవారం అధికారులు ఇది మంచి ప్రభుత్వం నిర్వహించారు. ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఎస్.కొట్టాలపల్లె, జె.కొత్తపల్లె, ఉలవపల్లె గ్రామాల్లోఇది మంచి ప్రభుత్వం గ్రామసభలు అధికారులు నిర్వహించారు. ఎంఈవో-2 చౌడయ్య, వెటర్నరీ డాక్టర్లు అమరావతి, అధికారులు ఆయా గ్రామాల కూటమి నాయకులు పాల్గొన్నారు.



బద్వేలు.. తిప్పనపల్లె గ్రామంలో రితేష్‌కుమార్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న టీడీపీ నాయకులు

అట్లూరు..: రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యమని అట్లూరు టీడీపీ మండల అధ్యక్షుడు పి.మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం కొండూరు సచివాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాతమ్మ, ఏపీవో జయచంద్ర, పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్, సర్వేయర్ సుబ్బారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అమర్ నాథరెడ్డి, ఎం.మహేశ్వర్‌రెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, పి.గోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, బుర్రి రాజగోపాల్, బత్తల వెంకటసుబ్బయ్య, సంటెయ్య, సచివాలయ సిబ్బంది టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం..: మండలంలోని తోట్లపల్లె, సోమిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ,ఎంపీడీవో వెంగమునిరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి,కాణాల మల్లికార్జునరెడ్డి, యల్లటూరు సాంబశివారెడ్డి, ఎస్ఆర్ శ్రీనివాసులరెడ్డి, ముదుమాల పోలిరెడ్డి, నాగిపోగు గంగయ్య, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది పోస్టర్ ఆవిష్కరణ

ముద్దనూరు, సెప్టెంబరు 23: స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద పొలం పిలుస్తోంది కార్యక్రమం పోస్టర్‌ను సోమవారం అధికారులు ఆవిష్కరించారు.మంగళవారం నుంచి పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏవో వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ప్రతి వారంలో మంగళవారం, బుధవారం కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి చాముండేశ్వరి, తహసీల్దారు రామకుమారి, ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

'భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోండి'

బద్వేలు, సెప్టెంబరు 23 : పట్టణంలోని బాకరాపేట చెరువు ఆక్రమణతో పాటు సి.కొత్తపల్లె గ్రామ పొలంలో చెక్‌డ్యాంను నిర్మించిన కబ్జాదారులపై చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ కార్యదర్శి శ్రీను డిమాండ్ చేశారు. ఈ విషయమై సోమవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో, తహశీల్దారు, ఇరిగేషన్ శాఖల వారికి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

'అధికారులు వెంటనే న్యాయం చేయాలి'

జమ్మలమడుగు, సెప్టెంబరు 23: జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయ చాంబర్‌లో సోమవారం భూములు, స్థలాలు తదితర ప్రాంతాల్లోని సమస్యలపై బాధితులు ఆర్డీవో శ్రీనివాస్‌కు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ చర్యలు తీసుకుంటామని బాధితులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలమహానాడు ఉపాధ్యక్షుడు బాలకుమార్, సంఘటి పుల్లయ్య, బాలకుమార్ తదితరులు పాల్గొన్నారు.

50 లీటర్ల కల్లు పట్టివేత

జమ్మలమడుగు, సెప్టెంబరు 23: జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువులో సోమవారం రాత్రి 50 లీటర్ల కల్లు విక్రయిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. రాబడిన సమాచారం మేరకు వెంటనే విక్రయించే స్థలానికి వెళ్లి 50 లీటర్ల కల్లుతోపాటు ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.

మద్యం సీసాలు స్వాధీనం

కాశినాయన, సెప్టెంబరు 23:ఇటుకులపాడు గ్రామానికి చెందిన మల్లేముల రమణయ్య అనేవ్యక్తిని సోమవారం అరెస్ట్ చేసి అతని వద్దనుంచి 10 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ హనుమంతు తెలిపారు. సమాచారం మేరకు నిఘాపెట్టి మద్యం సహా రమణయ్యను పట్టుకుని కేసు నమోదు చేశామన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు స్మార్ట్ మీటర్లు

కొండాపురం, సెప్టెంబరు 23 : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నట్లు ఏఈ ఓబులేసు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ సర్వీసులకు మాత్రమే వీటిని అమరుస్తున్నట్లు ఏఈ తెలిపారు. తర్వాత దశల వారిగా వాణిజ్య అవసరాలు, ఇళ్లకు స్మార్ట్‌మీటర్లును బిగించే అవకాశం ఉందన్నారు.

అనుమానాస్పద వ్యక్తులపై సమాచారం ఇవ్వాలి

బ్రహ్మంగారిమఠం. సెప్టెంబరు 23 : బి.మఠం మండల పరిధిలో వసతిసముదాయాలు, లాడ్జీలకు కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా ఉన్నవారు వచ్చినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని బి.మఠం ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. అందులో భాగంగా సోమవారం స్థానికంగా ఉన్న లాడ్జీలను తనిఖీ చేశారు. లాడ్జి యజమానులతో మాట్లాడారు.

మున్సిపల్ కమిషనరుగా శ్రీనివాసులరెడ్డి

మైదుకూరు, సెప్టెంబరు 23 : మైదుకూరు మున్సిపల్ కమిషనరుగా శ్రీనివాసులరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న జబ్బార్‌మియా అనంతపురం జిల్లా గుత్తికి బదిలీకాగా, అద్దంకిలో విధులు నిర్వహించిన శ్రీనివాసులరెడ్డి మైదుకూరుకు బదిలీపై వచ్చారు.

పెన్నాకు కొనసాగుతున్న నీటి విడుదల

మైలవరం, సెప్టెంబరు 23: మైలవరం జలాశయం నుంచి పెన్నానదికి నీటి విడుదల కొనసాగుతోంది. సోమవారం గండికోట జలాశయం నుంచి 2500 క్యూసెక్కుల మేర మైలవరం జలాశయంలో చేరుతున్నాయి. మైలవరం నుంచి పెన్నాకు 2300 క్యూసెక్కులు, ఉత్తరకాలువకు 100 క్యూసెక్కులు, దక్షిణ కాలువకు 140 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు మైలవరం జలాశయ డీఈఈ నరసింహమూర్తి తెలిపారు.

ఏచూరి మరణం తీరని లోటు

కాశినాయన సెప్టెంబరు23: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కమ్యూనిస్ట్ మేధావి సీతారాం ఏచూరి మరణం సీపీఎంకు తీరనిలోటని ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యుడు అన్వేష్, మండల కన్వీనర్ పోలయ్య పేర్కొన్నారు. సోమవారం నర్సాపురంలో సీతారాం ఏచూరి మృతికి సంతాప సభ ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాలులర్పించారు. సీపీఎం నేతలు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు

బద్వేలు రూరల్, సెప్టెంబరు 23 : మండల పరిధిలోని తిప్పనపల్లె గ్రామంలో వంక పొరంబోకు స్థలంలో సోమవారం రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ నాగేశ్వరి మాట్లాడుతూ తిప్పనపల్లె వంక పొరంబోకు భూమి ఆక్రమణకు గురవుతోందని ఫిర్యాదు రావడంతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో విజయకుమార్, విలేజి సర్వేయరు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్యపరీక్షలు

పోరుమామిళ్ల, సెప్టెంబరు 23 : పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు పోరుమామిళ్ల పంచాయతీ కార్యాలయంలో వైద్యపరీక్షలతో పాటు రక్తపరీక్షలు నిర్వహించారు. ప్రస్తుత సీజన్‌లో వారు అనా రోగ్యాలకు గురికాకుండా ముందస్తు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నామని స్పెషల్ ఆఫీసరు విజయకుమార్, సర్పంచ్ యనమల సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, వైద్యులు ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

జమ్మలమడుగు..: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య కార్మికులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరంలో డాక్టర్లు, కార్మికులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ వైద్య శిబిరానికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది పరిశీలించారు.

మండలానికి చేరిన రెండో సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు

ప్రొద్దుటూరు టౌన్, సెప్టెంబరు 23: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకోసం రెండో సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు మండలానికి చేరాయి. మండలంలో 111 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 14,306 మంది విద్యార్థులు ఉన్నారు. మొదటి సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు సిలబస్ పూర్తికావడంతో రెండో సెమిస్టర్ 34,255 పుస్తకాలు రాగా అనిబిసెంట్ మున్సిపల్ పాఠశాలలో పుస్తకాలు నిలువ చేశారు. 10వ తరగతి భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పుస్తకాలు , ప్రతి తరగతిలోనూ ఒక్కోసబ్జెక్టు పుస్తకం రావాల్సి ఉంది. పాఠ్యపుస్తకాలను త్వరలో పాఠశాలలకు అందజేస్తామని ఎంఈవో సావిత్రమ్మ తెలియజేశారు.

కాలుష్యాన్ని నివారిద్దాం

ఖాజీపేట, సెప్టెంబరు 23: కాలుష్యాన్ని నివారించి భావితరాల వారికి కాలుష్యం లేని వాతావరణాన్ని అందిస్తామని ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి అన్నారు. సోమవారం ఆయన కుమారుడు కేవీ సాయిచరణ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పత్తూరు స్కూల్‌లో 35 చెట్లను నాటించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో-2 నాగరాజు, ఎంపీటీసీ రాముడు, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ రవిచంద్ర, టీడీపీ నాయకులు పుల్లయ్యనాయుడు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు పత్తూరు బీట్ ఆఫీసర్ లింగనాయుడు, ఉపాధ్యాయురాలు నూర్జహాన్, అంగన్వాడీ టీచర్ నిర్మల, స్కూల్ కమిటీ చైర్మన్ వెంకటేష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి: ఎంఈవో

కాశినాయన, సెప్టెంబరు 23: విద్యార్థులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఎంఈవో ప్రమీల పేర్కొన్నారు. సోమవారం నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ఆటల పోటీలను ఆమె ప్రారంభించారు. నర్సాపురం మోడల్ పాఠశాల, కోడిగుడ్లపాడు, నర్సాపురం జడ్పీ ఉన్నతపాఠశాలలు, అశోక్‌కుమార్‌రెడ్డి విద్యాసంస్థల విద్యార్థులు ఈపోటీల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు కొండిశెట్టి, పీఈటీ గురయ్య ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



నృత్యం చేస్తున్న విద్యార్థులు

ప్రొద్దుటూరు టౌన్, సెప్టెంబరు 23: సమయాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రాణి తిరుమలదేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలను రాయల్ కౌంటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్లు ఘనస్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తరుణ్ ఇంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి



మాట్లాడుతున్న విజయజ్యోతి

బద్వేలు, సెప్టెంబరు 23 : కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా కష్టపడి పనిచేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి కోరారు. నియోజకవర్గ వర్గాల వారీగా నిర్వహించిన సమావేశంలో భాగంగా సోమవారం బద్వేలు నియోజకవర్గంలోని బద్వేలు పట్టణం ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతం దిశగా ప్రతి కార్యకర్త అడుగులు వేయాలన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిని , షర్మిలను ముఖ్యమంత్రి చేసేంతవరకు ప్రతి కార్యకర్త పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు డాక్టర్ అన్వర్, అచ్యుతరాజు, నరసింహ, మధుసూదన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, గంగయ్య పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడలకు కేజీబీవీ విద్యార్థులు



విద్యార్థులతో ప్రత్యేక అధికారి ఫణిశ్రీ

అట్లూరు, సెప్టెంబరు 23 : మండలంలోని కేజీబీవీ విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు లక్ష్మీప్రసన్న, సుప్రియ, ఝాన్సీ, లక్ష్మి ఎంపికైనట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారి ఫణిశ్రీ తెలిపారు. అలాగే బుధవారం నెల్లూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ అండర్ 19 టెన్నిస్ బాల్ క్రికెట్ క్రీడల్లో కడప టీం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అట్లూరు కస్తూర్బా విద్యార్థి రిషిత బెస్ట్‌ప్లేయర్‌గా నిలవడంతో ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినం దించారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

ముద్దనూరు సెప్టెంబరు23:క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని ఎస్ఐ మైనుద్దీన్ పేర్కొన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రెండో రోజు నిర్వహిస్తున్న అథ్లెటిక్ క్రీడలను సోమవారం ఎస్ఐ ప్రారంభించారు. అలాగే క్రీడాకారులు పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజబాబు, పీడీ మాధవరెడ్డి పాల్గొన్నారు.

పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందించాలి

కొండాపురం, సెప్టెంబరు 23 :పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి తెలిపారు. సోమవారం మండలంలోని కె.సుగుమంచిపల్లె అంగనవాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా పోషక పదార్థాల ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ స్వరూపరాణి, అంగనవాడీ టీచర్లు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం ద్వారా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి

ఖాజీపేట, సెప్టెంబరు 23: ధ్యానం చేయడం పెరుగుతుందని పిరమిడ్ సొసైటీ ధ్యాన ప్రచార నిర్వాహకురాలు శైలజ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మోడల్‌స్కూల్, కస్తూర్బా గాంధీ విద్యాలయం, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శిక్షణ నిర్వహించారు. మండల పరిధిలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో 41 రోజులు శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ధ్యానం చేయడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పిరమిడ్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, నరసింహులు, వెంకటసుబ్బయ్య, విజయలక్ష్మి, వెంకటప్రసాద్, శోభిత, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు మట్కా బీటర్లు అరెస్టు

ప్రొద్దుటూరు , సెప్టెంబరు 23 : ప్రొద్దుటూరు ఒన్‌టౌన్ పోలీసు స్టేషను పరిధిలో వేరు వేరు చోట్ల ముగ్గురు మట్కా బీటర్లను అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. పెన్నానగర్‌కు చెందిన సాదక్, వినాయక నగర్‌కు చెందిన గూగూడు, ఆర్ట్స్‌కాలేజీ రోడ్డుకు చెందిన ఖాదర్ అరెస్టు అయిన వారిలో వున్నారు. వీరి వద్దనుంచి దాదాపు 33 వేల నగదు మట్కా పట్టీలు స్వాధీనం చేసుకున్నట్లు ఒన్‌టౌన్ పోలీసులు తెలిపారు.